తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# బొప్పాయి పంటపై అడవి పందుల దాడి

## లబోదిబోమంటున్న రైతులు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజపురం, ఉర్లగడ్డ పోడు తదితర ప్రాంతాలలో నిత్యం రాత్రి వేళలో బొప్పాయి పంటపై అడవి పందులు దాడి చేయడంతో ఆ రైతులు లబోదిబోమని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అత్యంత ఖరీదైన బొప్పాయి మొక్కలను కొనుక్కొని రైతులు అత్యంత ఖర్చుతో కూడిన పంట సాగు చేస్తున్న సందర్భంలో రైతులు కు అడవి పందులు షాక్ ఇస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ పందులు అటవీ సమీప ప్రాంతంలో సాగు చేసుకుంటున్నా బొప్పాయి, కర్బూజా, దోస తదితర పంటలపై నిత్యం దాడులు చేసి రైతులను నష్టపరుస్తున్నాయి. కేవలం పంటనే కాకుండా డ్రిప్పు పైపులు, మోటర్లు తదితర వాటిపై దాడులు చేసి రైతులను నిత్యం నష్టపరుస్తున్నాయని వీటి దాడి నుండి రక్షించాలని రైతులు కోరుతున్నారు. అటవీ శాఖ అధికారులు చొరవచూపి నష్టపోయిన రైతులకు న్యాయం చేసి నష్టపరిహారాన్ని మంజూరు చేయాలని సంబంధిత రైతులు కోరుకుంటున్నారు.

# దడపుట్టిస్తున్న సూర్యుని సెగలు!

## -మేనెల వరకు తప్పని ఎండతీవ్రత



ప్రభాతవార్త-తిరుపతి:

తెల్లారితే చాలు సూర్యుడు భగ భగ మండిపోతున్నాడు. అసలే వేసవి ఆపై ఉదయం 6గంటలకే సూర్యప్రతాపం తీవ్రంగా ఉండటంతో ఉదయం 10గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం 11గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు జనం రోడ్లపై పెద్దగా కనిపించడంలేదు. ఎండలకు భయపడి పోతున్నారు. ఎండలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎవరూ బయటకు రాని పరిస్థితి ఈ సంవత్సరం వచ్చేసింది. ఏప్రిల్ మూడవవారంలోనే ఎండలు తీవ్రంగా ఉంటే మేనెలలో మరింతగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40డిగ్రీలు ఉండగా మేనెలలో 45-47డిగ్రీల వరకు నమోదవుతాయి..ఈ సమయంలో భూమి మీద నేరుగా అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయని హెచ్చరికలు. భూమి మీద నిప్పు అంటించినట్టు ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు తప్పని సరి అని సూచిస్తున్నారు. చిన్న పిల్లలను బయటకు రాకుండా చూడాలని వైద్యులు చెబుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ వరకు చేరడంతో ఇప్పుడే భయంగొల్పిస్తోంది.

## ప్రతి చెరువుకు

# నీరు చేరేలా ప్రణాళికలు

- నిర్ధేశించిన గడువులోపు జలధార-జలభారతి పనులు
- అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్.

చిత్తూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

జిల్లాలో జలధార కార్యక్రమంలో ప్రతి చెరువుకు నీరు చేరేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం నగరి డివిజన్‌కు సంబంధించి జలధార నీటి భద్రతపై కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జలధార కార్యక్రమం కింద నీటి సంరక్షణ పనులను నిర్ధేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాల స్థాయి పెంపుకు జలధార-జలభారతి కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మండలాలు, గ్రామాల వారీగా చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి ఫీడర్ ఛానల్స్‌తో పాటు చెరువుల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఈ నెల 20వ తేదీలోపు జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జలధార కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో మరింత ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు, వాగులు, వంకలను గుర్తించాలన్నారు. గ్రామ స్థాయిలో వాటర్ రిసోర్స్ అధికారులు, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్, క్షేత్ర స్థాయి సిబ్బంది, వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి చెరువులు, వంకల పరిస్థితులను అంచనా వేయాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సీ వెంకటేశ్వరరాజు, ఇరిగేషన్ డిఇ జయచంద్రబాబు, డ్వామా ఎపిడి మల్లికార్జున, విజయపురం, నిండ్ర, కార్వేటినగరం, వెదురుకుప్పం, నగరి మండలాల ఎంపిడిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి



చంద్రగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకున్న ప్రమాదంలో తొండవాడకు చెందిన శ్రీనివాసులు రెడ్డి (60) మృతి చెందాడు. గ్రామస్థుల వివరాల మేరకు.. తొండవాడకు చెందిన శ్రీనివాసులు రెడ్డి తన స్కూటీపై తొండవాడకు వెళుతున్నాడు. బంగారుపాళ్యం నుండి తిరుపతికి బుల్లెట్‌పై వెళుతున్న యువకుడు స్కూటీని తొండవాడ ఫ్లైఓవర్ సమీపంలో వేగంగా ఢీకొట్టాడు. ఇద్దరికీ గాయాల య్యాయి. దీంతో 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి తిరుపతి రుయాకు తరలించారు. అయితే అపస్మారక స్థితిలోకి జారుకున్న శ్రీనివాసులు రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు. సుధాకర్‌రెడ్డి మృతితో తొండవాడలో విషాధఛాయలు అలుముకున్నాయి.

# యస్వీయూలో నీటి సంరక్షణపై భారీ అవగాహన ర్యాలీ




తిరుపతి విద్య ఏప్రిల్ 18 ప్రభాత వార్త

ఎస్వీయూలో నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ సూచనల మేరకు వాటర్ పాజిటివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. బ్యూరో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నీటి వినియోగంపై బాధ్యతా భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు, రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ఎన్.ఎస్.ఎస్. అధికారి ఆచార్య దామోదరం తదితరులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వారు నీటి సంరక్షణకు సంబంధించిన సందేశాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు నినాదాలతో నీటి సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ర్యాలీ అనంతరం యూనివర్సిటీ పరిధిలోని ప్రతి భవనానికి సమీపంలో ఉన్న ఇంకుడు గుంతలను పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని గుంతలను శుభ్రపరచి, మరమ్మతులు చేసి నీటి నిల్వకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సిబ్బంది , వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా నీటి సంరక్షణపై విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో మంచి అవగాహన ఏర్పడిందని అధికారులు తెలిపారు.

# జల సంరక్షణకు 100రోజుల కార్యాచరణ

## కలెక్టర్ - ఎమ్మెల్యే సమీక్ష



తిరుపతిరూరల్, ఏప్రిల్ 18ప్రభాతవార్త:

భూగర్భ జలాల పెంపు, నీటి భద్రత బలోపేతానికి ప్రభుత్వం చేపట్టిన 'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని పేరూరు చెరువు వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100రోజుల యాక్షన్ ప్లాన్‌తో చెరువుల పునరుద్దరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి, జిల్లా వ్యాప్తంగా నీటి వనరుల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని వివరించారు. ఈ చర్యలతో నీటి నిల్వలు పెరిగి, సాగు, తాగునీటి సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. చెరువులు, నీటి కుంటల సంరక్షణతో పాటు భూగర్భ జలాలను పెంచడం ప్రధాన లక్ష్యమన్నారు. సాగునీటి సంఘాల ద్వారా నీటి సంరక్షణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. పేరూరు చెరువును కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి పరిశీలించి, కట్ట సంరక్షణపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. అనంతరం ద్విచక్ర వాహనంలో చెరువు పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతిరూరల్ తహశీల్ధార్ జనార్ధన్‌రాజు, జలవనరుల శాఖ ఇఇ వెంకటేశ్వరప్రసాద్, సాగునీటి సంఘ సభ్యులు, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, టిడిపి నాయకులు అమిలినేని మధు, మల్లంగుంట సింగిల్ విండో సొసైటి అధ్యక్షుడు మధుశేఖర్, నాగూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచ్చిపై ప్రసన్న వేంకటేశ్వరుని విహారం



వడమాలపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

అప్పలాయగుంటలో అభయమస్తంతో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం తిరుచ్చి వాహనం అధిరోహించి మాడా వీధుల్లో విహరించారు. శనివారం వేకువ జామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపిన వేదపండితులు నిత్యకైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి అలంకరణ అనంతరం భక్తులు సర్వదర్శనం చేసుకున్నారు. సాయంత్రం స్వామివారికి ఊంజల్‌సేవ జరిగింది. ఉభయ దేవేరులతో పాటు స్వామివారి ఉత్సవమూర్తులను ఊయాలలో కొలువు దీర్చగా గంటపాటు ఊయలలూగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన స్వామివారు మాడా వీధుల్లో విహరించారు. స్థానిక భక్తులు ధూపదీప నైవేద్యాలు స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, అర్చకులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నీరు అందుబాటులో ఉంటే

# అక్కడ అభివృద్ధి

## తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు



తిరుపతి, ఏప్రిల్ 18ప్రభాతవార్త:

నీటి పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యమని, నీరు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ అభివృద్ధి జరిగితుందని ప్రముఖులు తెలిపారు. భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర , జలధార- జల హారతి కార్యక్రమం శనివారం తిరుపతి చెన్నారెడ్డి కాలనిలో కృష్ణమ నాయుడు పుష్కరిణికి జలధార జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించి హారతులు సమర్పించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం జల సంరక్షణ మనందరి బాధ్యత అని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నగరపాలక అదనపు కమిషనర్ శారదా దేవి భూగర్భ జలాల పెంపు, ఇంకుడు గుంతలు ఏర్పాటుపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వేసవిలో నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం,టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి.పుష్పావతి యాదవ్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ఇ శ్యాంసుందర్, ఎంఇలు తులసి కుమార్, గోమతి, ఆరోగ్యఅధికారి డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి,ఉద్యానవిభాగం అధికారి హరికృష్ణ,టిడిపి నేతలు వి.పుష్పావతి యాదవ్, ,ఆర్.సి.మునికృష్ణ, నరేంద్ర, కంకణాల రజినీకాంత్‌నాయుడు, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో చంద్రబాబుకు సాటి..పోటీ లేరు

## ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడుకు కుప్పంలో ఎవరూ సాటి, పోటీ లేరని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం కడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రస ంగించారు. కుప్పంలో తనకు ఓట్లేయని 72వేలమందికి కూడా పార్టీలు చూడక సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కుప్పంలో వేలకుటుంబాలు, ప్రజల జీవితాలు సిఎం చంద్రబాబుతోనే బాగుపడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే 3500కోట్లఖర్చుతో కుప్పానికి కృష్ణాజలాలు తెచ్చిన సిఎం చంద్రబాబు మరో 2800కోట్లతో గండికోట నుంచి జలాలు తెచ్చి ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. త్వరలోనే ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇప్పటికే 7203కోట్లతో ఏడు భారీ పరిశ్రమలు కుప్పం వచ్చాయన్నారు.త్వరలోనే అడిడాస్ షూ కంపెనీ వస్తుందన్నారు. కుప్పంలో ఏర్పాటయ్యే పరిశ్రమల ద్వారా 30-40వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.కుప్పం పరిశ్రమల హబ్‌గా మారబోతోందన్నారు. మదర్ డెయిరీ,ఏస్ ఇంటర్నేషనల్ సంస్థల ద్వారా మహిళలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఇప్పటికే రోజుకు కుప్పంలో 4.5లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతోందని దీన్ని మరింత పెంచేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. కుప్పం పట్టణం సైతం శాటిలైట్ టౌన్‌షిప్‌గా మారబోతోందన్నారు. కుప్పంలో కృష్ణాజలాలతో ఇప్పటికే 150చెరువులు నిండాయని ఇక్కడ ఉన్న 554 చెరువులు కూడా పూర్తిగా నిండేలా సిఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. ( ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ అధికారులు, ప్రజల మధ్య గ్యాప్ ఉందన్నారు. అధికారులు ప్రజలకు చేరువ కావడంతో పాటు ప్రజాప్రతినిధులకు కార్యక్రమాల సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలకు పారిశ్రామికవేత్తలుగా మార్చాలని సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో డిఆర్‌డిఎ పి.డి. శ్రీదేవి, ఎంసి ఛైర్మన్ జిఎం రాజు, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కడ సభ్యులు రాజ్‌కుమార్, రామచంద్ర,సుగుణమ్మ, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కార్పోరేషన్ డైరెక్టర్ శరవణ, ఎపిఎంలు, వెలుగు సిసిలు, మెప్మా,సంఘమిత్రలు పాల్గొన్నారు.



# నాగపడగల కరగింపు లాభామా? నష్టమా?

## లోపభూయిష్ట విధానాలపై అధ్యయనం అవసరం

శ్రీకాళహస్తి ఏప్రిల్ 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరునికి కోట్లలో రాబడి తెచ్చిపెడుతున్న రాహుకేతుదోష నివారణ పూజల్లో భక్తులు సమర్పిస్తున్న వెండి నాగపడగలను కరించే ప్రక్రియ వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. ఈ అంశానికి సంబంధించి అధికారులు,పాలకులు ఆలోచించాల్సి ఉంది. ప్రస్తుతం వెండి ధర ఆకాశానికి తాకింది కాబట్టి సరే. కానీ ఇక్కడ భక్తులు సమర్పించిన నాగపడగలను హైదరాబాదులోని మింట్‌కు తరలిస్తున్నారు.అంటే ఇందుకు అయ్యే ఖర్చు బోలేడు. ఇక్కడ భక్తులు సమర్పించిన వెండి నాగపడగలు సుమారు 1700 కిలోల పొగయ్యే వరకు నిరీక్షించి తరువాత వాటిని తీసుకెళతారు. తీసుకెళ్ళటానికి మొదట ఇన్సు రెన్సు సుమారు రూ.10లక్షలు ప్రభుత్వానికి చెల్లించాలి.ఇది తిరిగిరాని సొమ్ములు. ఇక వెండి నాగపడగలను వేసుకొనుటకు ఓ వాహనం, దానికి వెంబడించి ముగ్గురు అధికారుల వాహనం, అలాగే దానికిసెక్యూరిటిగా జిల్లా ఎస్పి ఆదేశించినట్లు పది మంది పోలీసులు..వారికి దేవస్థానం రెండు ఇన్నోవా కార్లను కేటాయించారు. వారికి సుమారు రూ.,5లక్షలు చెల్లించాలి. అలాగే ప్రభుత్వానికి రూ.1.5లక్షల చలాన కట్టాలి. ఇక మింట్‌కు తరలించిన వెండి నాగపడగలను కరగించి శ్లాబులుగా తయారు చేయటానికి మింట్‌కు సుమారు 45 నుంచి 50లక్షలు చెల్లించాలి.ఇవిభక్తులు సమర్పించిన వెండి నాగపడగలను కరించే ప్రక్రియలో అంశాలు.వెండితో వెళ్ళిన దేవస్థానం అధికారులు మూడు లేదా పది రోజులు అయినా అక్కడే ఉండాలి. ఆ సీట్లలో పనులు పెండింగ్.

**ఇక వచ్చిన తరువాత మళ్ళీ నాగపడగలు:**

మింట్‌నుంచి తెచ్చిన వెండి శ్లాబులను మళ్ళీ ఇక్కడ నాగపడగలుగా తయారు చేయుటకు ప్రత్యేక మింట్ ఏర్పాటు చేయబడింది.ఇక్కడ నాగపడగలను తయారు చేసే నిపుణులను విధి నిర్వహాణకు తీసుకున్నారు.మింట్ ఏర్పాటు చేసుకున్నారు. శ్లాబులుగా తెచ్చుకున్న వెండిని కరగబెట్టి 5గ్రాముల తూకంతో నాగపడగలను తయారు చేస్తారు. ఇందుకు దేవాదాయకమిషనర్ ఆదేశాలతో రూ.3.25లు చెల్లిస్తున్నారు. తయారు చేసిన నాగపడగలను పూజలకు అందిస్తారు.ఇలా నాగపడగల తయారికి సంబంధించి ఖర్చులు తడిపిమోపెడుగా ఉన్నాయి. వీటి తయారికి సంబందించిన అంశంపై పాలకులు,అధికారులు సమగ్రంగా అధ్యయనం చేయాల్సి ఉంది.

# స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో ప్రతి పౌరుడి పాత్ర కీలకం

– కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ ఆవరణలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్కరు స్వచ్ఛత పట్ల బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో ప్రతి మూడవ శనివారం ఒక థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపడుతున్నామని ఈ వారం జలహారతి జలధార థీమ్‌తో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వంద రోజుల కార్యాచరణ ద్వారా భూగర్భ జలాలు పెంచడంతో పాటు స్వచ్ఛమైన వాతావరణం సాధిద్దామన్నారు. పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, వ్యక్తిగతంగా, సామూహికంగా శ్రమదానం చేయడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర సంకల్పం ను సకారం చేయవచ్చునన్నారు. నేను నా పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తూ నా వంతు కృషిగా స్వచ్ఛతా కార్యక్రమాల్లో శ్రమదానం చేస్తాను అని అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని సెక్షన్ల సూపరిడెండెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్వర్ణ గ్రామ ఆఫీసర్‌గా బాలకృష్ణ నాయక్

**బైరెడ్డిపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



బైరెడ్డిపల్లె మండలం స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కు సంబంధించి మండల స్వర్ణ గ్రామ ఆఫీసర్‌గా బాలకృష్ణ నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పుంగనూరుమండలపరిషత్‌కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై మండల స్వర్ణ గ్రామం ఆఫీసర్‌గా బైరెడ్డిపల్లె మండలంకు వచ్చారు. మం డల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఉపేంద్రన్‌కు ఆయన జాయినింగ్ లెటర్ సమర్పించి బాధ్యతలు స్వీకరించారు.

## 24,25,26 తేదీల్లో ఉరుసు ఉత్సవాలు

**పలమనేరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**



పలమనేరు సమీపంలోని దండపల్లె రోడ్డులో 78వ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 24,25,26 తేదీల్లో వైభవంగా నిర్వహిస్తారు. శనివారం దర్గా వద్ద ఇందుకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ముస్లిం సోదరులు ప్రతి ఏటా ఉరుసు ఉత్సవాలు జరపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా 23న గంధం ఊరేగింపు ఉంటుంది. ఎంబిటి రోడ్డులోని పెట్రోలు బంకు నుండి రాత్రి 10 గంటలకు గంధం ఊరేగింపు ప్రారంభమౌతుంది. మేళ తాళాలు, బ్యాండు వాయిద్యాలు, బీడీ డ్యాన్సులు బాణసంచా కాల్పులతో ఊరేగింపు ఎంబిటి రోడ్డు, మదనపల్లె రోడ్డు మీదుగా దండపల్లె రోడ్డులోని దర్గా వద్దకు చేరుకుంటుంది. 24. 25 తేదీల్లో ఉరుసు, ఖవ్వాలీ పాటల పోటీల ఉంటాయి దూర ప్రాంతాల నుండి వచ్చే ముస్లిం సోదరులు ఖవ్వాలి పాటలతో అలరిస్తారు. ఇక ఉత్సవాల సందర్భంగా అన్నదానం ఉంటుంది. హిందూ ముస్లిం సోదరులు ఈ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ నిర్వాహకులు సర్వర్ తదితరులు కోరుతున్నారు.

## ప్రభుత్వం ఊరి బడిని కాపాడుకుందాం

**పూతలపట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



పభుత్వం బడిలో విద్యార్థులను చేర్పిద్దామన్నారు. ఊరి బడిని కాపాడుకుందాం అంటూ ఈ కార్యక్రమం పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుంటూరు మురళి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప నాయుడు ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం మన ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో పూతలపట్టు మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ పూతలపట్టు ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి సహకారంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల మిన్న అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం అని పిలుపునిస్తూ పూతలపట్టు పట్టణ వీధుల్లో అవగాహన ర్యాలీని చేశారు.పంచాయ తీ సెక్రటరీ చంద్ర మౌళి ర్యాలీలో హై స్కూల్ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ మండల నాయకులు రవి, ఎస్పీబాష, చంద్ర, మునిరత్నం, యోగేశ్వర్ నాయుడు, శ్వేత, నాగరాజ, రమేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ

**పూతలపట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



ప్రభుత్వ జూనియర్ కళాశాల పూతలపట్టు నందు శనివారం విద్యార్థులకు ప్రభుత్వం వారు 2వ సంవత్సరం పాఠ్య పుస్తకాలు ఉచితంగా అన్ని గ్రూపుల వారికి ప్రిన్సిపాల్ రమేష్ చేతుల పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కళాశాలలో అధ్యాపకులు జీవి సత్యనారాయణ, శ్యామల, మమతా తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఇ టెన్త్ ఫలితాల్లో హాకింగ్స్ విజయభేరి

**కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



స్థానిక హాకింగ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సిబిఎస్ఇ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయభేరి మోగించినట్లు స్కూల్ ఛైర్మన్ ఎస్‌డి హఫీజ్ తెలిపారు. మొత్తం వందశాతం ఫలితాలు సాధించారన్నారు. యాభైశాతం విద్యార్థులు డిస్ట్రింక్షన్లు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు షబ్బీర్, రఫీక్, హెచ్‌ఎం మిల్లర్, ఉప హెచ్‌ఎం అరుణాసింగ్ చౌహాన్, గౌతమన్, కిండర్ గార్డెన్ కో ఆర్డినేటర్ నదియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంచే సంఘమిత్రలకు సెల్‌ఫోన్లు పంపిణీ

**కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) ద్వారా సంఘమిత్రలు (విఓఎ)లకు సెల్ ఫోన్లను అందజేస్తోంది. ఈకార్యక్రమంను శనివారం స్థానిక కడ కార్యాలయంలో నిర్వహించారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న 171 మంది సంఘమిత్రలకు ప్రభుత్వవిప్, కడ పిఏసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కడ సభ్యులు రాజ్‌కుమార్, రామచంద్ర,సుగుణమ్మ, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కార్పోరేషన్ డైరెక్టర్ శరవణ, ఎపిఎంలు చంద్రశేఖర్, శ్రీనివాసమూర్తి, శ్రీనివాస్, గ్రీటా, వెలుగు సిసిలు, మెప్మా,సంఘమిత్రలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై పెట్రోల్‌బంక్..ఫ్యాక్టరీల్లో అవగాహన

**కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



అగ్నిప్రమాద వారోత్సవాల్లో భాగంగా శనివారం పెట్రోల్‌బంక్, స్థానిక గ్యాస్ గోడౌన్ వద్ద అగ్నిప్రమాదాల నివారణపై ఫైర్ అధికారి నేతాజీ అధ్వర్యంలో అవగాహన కల్పించారు. అలాగే దొడ్ల డెయిరీ వద్ద సైతం ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ప్రజలకు డెమో నిర్వహించి అవగాహన కల్పించారు.ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పంలో స్విమ్స్ ఆస్పత్రిచే ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

సిఎం చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ఈనెల 20వతేది కుప్పం ఏరియా ఆస్పత్రిలో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి వైద్యులచే ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వవిప్, కడ పిఏసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 9గంటలనుంచి శిబిరం మొదలవుతుందన్నారు. 35-65 ఏళ్లలోపు మహిళలకు ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు పదివేల దాకా ఖర్చుఅవుతుందని అయితే ప్రజలకు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కేన్సర్ నిర్ధారణ అయితే ప్రజలకు తిరుపతి స్విమ్స్‌లో చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. కుప్పం ప్రాంత ప్రజలు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెదేపాలో చేరిన పాతిక కుటుంబాలు

రామకుప్పం ఏప్రిల్ 18 ప్రభాతవార్త మండలంలోని ఉన్సిగాని పల్లి పంచాయతీ లింగాపురం గ్రామానికి చెందిన పాతిక కుటుంబాలు శనివారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో వీరంతా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ ,మాజీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి ,స్థానిక నేతలు పాల్గొన్నారు .

## హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



చిత్తూరులో శనివారం జరిగిన న్యాయ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర హైకోర్టు జడ్జి, చిత్తూరు జిల్లా పరిపాలన న్యాయమూర్తి నినాల జయసూర్యను కలెక్టర్ సుమిత్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. చిత్తూరు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో హైకోర్టు న్యాయమూర్తి నినాల జయసూర్యను కలెక్టర్ సుమిత్‌కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ప్రజల భాగస్వామ్యంతో క్లీన్ చిత్తూరుకు శ్రీకారం

– మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్

**చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



ప్రజల భాగస్వామ్యంలో చిత్తూరు నగరంను క్లీన్ చిత్తూరుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు నడుంబిగించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహరాజు పిలుపునిచ్చారు. స్వర్ణఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమీషనర్ నరసింహరాజు జలధార–జలహారతి కార్యక్రమంను కట్టమంచి, గంగినేని చెరువుల వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహరాజుతో పాటు చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడు, ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్ తదితరులు స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, పార్టీల నాయకులు, సిబ్బంది, స్థానిక ప్రజలు కట్టమంచి చెరువు కట్టపై శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ నరసింహప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తూరు నగరంను క్లీన్ చిత్తూరుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు భాగస్వాములై విజయవంతం చేసి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిపి నాగేంద్ర, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సునీల్‌చౌదరి, అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, నగర పార్టీ అధ్యక్షుడు నరేష్‌చౌదరి, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జింక మృతి



**చిత్తూరు హెల్త్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త;**

చిత్తూరు నగరంలో ఓ జింక మృతి చెందింది. 15వ డివిజన్‌రెడ్డిగుంట సమీపంలోని వినాయక స్వామి ఆలయం దగ్గర అటవీ ప్రాంతం నుండి నీటి కొరకు వచ్చిన జింక.. కుక్కల దాడికి గురై ప్రాణాలు విడిచినది. చంద్ర అనే స్థానికుడు టీడీపీ 15వ డివిజన్ ఇంచార్జ్ రామినేని రాముకు సమాచారం అందించారు. ఆయన ఫారెస్ట్ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి జింకను తీసుకెళ్లడం జరిగినది.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ క్యాంపు

**చిత్తూరు హెల్త్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



;భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చిత్తూరు జిల్లా విద్యాశాఖ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న పీఎం శ్రీ స్కూల్స్ అన్నిటికీ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రవేశ నుండి ద్వితీయ సోపాన వరకు ట్రైనింగ్ క్యాంపు తేది 1604 2026 నుండి 20042024 వరకు బిఎస్ కన్నన్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతుంది. ఈ క్యాంపు కి జిల్లాలో ఉన్న పీఎం శ్రీ కి పాఠశాలల నుండి అమ్మాయిలు 160 మంది మరియు అబ్బాయిలు 140 మంది పాల్గొనడం జరిగింది స్కౌట్స్ కి క్యాంపు ఆఫీసర్ గా డాక్టర్ ఎన్ కోటేశ్వరరావు, డాక్టర్ ఎస్ మోహన్, జిల్లా సెక్రటరీ ట్రైనింగ్ స్టాఫ్ జగన్,ఈ క్యాంప్ కి సంబంధించిన నిర్వహణ మొత్తం జిల్లా కోశాధికారి శ్రీ హాసన్ బాషా గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు గైడ్స్ కి ఎల్వోసీగా వాణిశ్రీ సరిత సంధ్యా, భువనేశ్వరి వ్యవహరిస్తున్నారు ఈ క్యాంపు లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా చీఫ్ కమీషనర్, మరియు విద్యాశాఖ అధికారి పాల్గొని స్కౌట్స్ అండ్ గైడ్స్ వలన పిల్లలో దేశభక్తి, క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి అని తెలిపారు ఈ క్యాంపు కి తీలీరీ బిబీలీ మరియు లిటిల్ ఫ్లవర్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కోమల గారు జెసినీత సహాయ సహకారాలు అందిస్తున్నారు

## పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**గుడిపాల హెల్త్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త;**



రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండలంలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదీ సీఎం జన్మదిన వేడుకల నిర్వహణపై జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు ఎంపీపీ గొల్ల హరిప్రసాద్ చౌదరి టిడిపి నాయకులు కలిసి శనివారం గుడిపాల అన్నా కాంటీన్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా భారీ ఎత్తున కేక్ కటింగ్ కార్యక్రమం, బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరంతెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ ఉపాధ్యక్షుడు ధన సింగ్, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం యాదవ్, అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి శరత్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్...

## హైకోర్టు జడ్జిని కలిసిన న్యాయశాఖ ఉద్యోగులు

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



ఉమ్మడి చిత్తూరు జిల్లా న్యాయాధికారుల వర్క్‌షాపు కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీ నినాల జయసూర్యను శనివారం చిత్తూరు న్యాయశాఖ ఉద్యోగులు మర్యాదపూర్వంగా కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజే సారు. హైకోర్టు జడ్జిని కలసిన వారిలో కె గోపినాథరెడ్డి, కెబి లక్ష్మీపతి, రవీంద్రరెడ్డి, సుందర్, పవనకుమారి, రెడ్డెప్ప, దిలీప్‌కుమార్‌లు వున్నారు.

## గోల్డెన్ టెంపుల్ నారాయణి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శనివారం వేలూరు గోల్డెన్ టెంపుల్ నారాయణి అమ్మవారిని దర్శించుకొన్నారు. వీరికి టెంపుల్ పిఆర్‌ఓ కళ్యాణ్‌చక్రవర్తి అమ్మ వారి దర్శనం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ పిఆర్‌ఓ కళ్యాణ్‌చక్రవర్తితో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీకార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు వున్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## మహిళల భద్రతకు పెద్దపీట డిఎస్పి పార్థసారథి

**శాంతిపురం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు కుప్పం డి.ఎస్.పి పార్థసారథి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల కార్యాలయంలో సురక్ష చిత్తూరు కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సును జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించారు .ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చిందని పేర్కొన్నారు .ప్రత్యేక యాప్ ను సైతం అందుబాటులో తీసుకువచ్చింది అన్నారు. మహిళలు, బాలికలు ఏదేని సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్ బాబు, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ నరేష్, సిడిపిఓ కల్పన, మహిళలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీ సీజ్

హిటాచి ..కంప్రెసర్ వాహనాలు స్వాధీనం

**శాంతిపురం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



మండలంలోని రాళ్ళ బూదుగురు పంచాయతీ సోలిశెట్టి పల్లి గ్రామ సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీపై కుప్పం డి.ఎస్.పి పార్థసారథి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ మెరుపుదాడులు నిర్వహించి అక్రమ క్వారీని సీజ్ చేశారు. కుప్పం కు చెందిన నాగేంద్రబాబు అనే వ్యక్తి సోలిశెట్టిపల్లి వద్ద అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నాడని గుర్తించారు .ఈ సందర్భంగా క్వారీలో ఉన్న హిటాచి వాహనం ,రెండు కంప్రెసర్ ట్రాక్టర్లను సీజ్ చేసి భూగర్భ గనుల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎవరైనా అక్రమ క్వారీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా డిఎస్పి పార్థసారథి హెచ్చరించారు. గ్రామాల్లో చుట్టుపక్కల ఎవరైనా అక్రమ క్వారీ లు నడుపుతుంటే పోలీసులకు తగు సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు .కార్యక్రమంలో రాళ్ల బూదుగురు ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు .

## వెంకటాపురంలో వైద్య శిబిరం

**శాంతిపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



మండలంలోని కర్లగట్ట పంచాయతీ వెంకటాపురం గ్రామంలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జ్ గిరిధర్, రుద్రప్ప మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన టాటా సంజీవిని ప్రాజెక్టును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

**శాంతిపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను శాంతి పురంలో ఘనంగా నిర్వహించాలని ప్రతి కార్యకర్త నేతలు కలిసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు ఉదయ్ కుమార్ నాయుడు కోరారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రతి గ్రామంలో కూడా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. గతం లో ఉన్న , ప్రస్తుత కుప్పాన్ని చూసకుంటే ఎంత తేడా వచ్చిందో అది పెద్దలకు మాత్రమే తెలుసు అని ఆ తేడాను తెప్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు .గతంలో కుప్పం అంటే ఓ పనిష్మెంట్ ఏరియా గా ఉండేదని ఎవరు ఇక్కడ వచ్చి పనిచేయాలన్న పనిచేసే వారు కాదన్నారు అదే ప్రస్తుతం ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడాలని కూడా ఉన్నారని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథ నాయుడు ,జనార్దన్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మన్ గోపాల్ , మణి, చంద్ర ,రెస్కో డైరెక్టర్ బసవరాజు, గిరి ,రాజు, రాజేంద్ర, బాలు, లోకి ,రమేష్ నాగరాజు ,కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కుప్పం సాధనకు కృషి చేయాలి

ఆర్టీసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ కుప్పం సాధనకు ప్రజలందరూ సహకరించాలని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కంగుంది గ్రామంలో ఆయన స్వయంగా చీపురు పట్టి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ కోసం ఎలక్ట్రిక్ ఆటో లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పంచాయతీల నుంచి చెత్త సేకరణకు ట్రాక్టర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ప్రజలందరూ తడి, పొడి ,హానికర చెత్తలను వేరుగా చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని కోరారు .కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ధన శేఖర్, షరీఫ్, తిరుపతి, విసి మంజునాథ్, మునాఫ్ ,లోకేష్, రాజేంద్ర పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

**రామకుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర టిడిపి నేతలు మునస్వామి, నారాయణ చారి,మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ,ఆనంద రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ 20వ తేదీన సోమవారం ఉదయం సుబ్రమణ్య స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి, మండలంలోని 23 పంచాయతీలోని క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జిలు, పంచాయతీ అధ్యక్షులు ,ఇతర నేతలు,కార్యకర్తలు 25 ట్రాక్టర్ల తో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటం, ఆయన ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ చిత్రాలు ఏర్పాటు చేసి, ద్విచక్ర వాహనాల తో పెద్ద ఎత్తున ర్యాలీగా కుప్పం తరలి వెళ్లాలన్నారు. కుప్పం ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన తిరుపతి సిమ్స్ ఆస్పత్రి వారి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. సాయంత్రం ప్రతి గ్రామంలోనూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఊరువాడ ఓ పండగల జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి కామరాజు నాయక్, నేతలు సీతాపతి, రామ్మూర్తి , చలపతి,గుర్రప్ప, కృష్ణ నాయక్, వెంకట్రామ గౌడు, గంట్లప్ప గౌడు, మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, రఘు, శంకరాచలం, అవినాష్, , బాలరాజు, కృష్ణారెడ్డి, అల్లి శీన, సురేష్, మంజునాథ్, బాలకృష్ణ ,హరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలి

**రామకుప్పం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యాబోధన అందించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని రాజుపేట వద్ద గల గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ ఏడవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలను చిన్నతనంలోనే చదువు పట్ల మక్కువ చూపి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందే ప్రయోజనాలను పాఠశాలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ సత్యేంద్ర శేఖర్, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, ఎంపీపీ సులోచన గురప్ప, స్కూల్ ఛైర్మన్ కృష్ణారెడ్డి,ఇంచార్జ్ కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతీశ్వర్, వినాయక స్కూల్ కస్పాండెంట్ కృష్ణన్,విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



చిట్టమూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: బాధితుల సమస్యలకు పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని గూడూరు శాసనసభ్యులు, రాష్ట్ర తెదేపా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ సునీల్ కుమార్ వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర తెదేపా ప్రధాన కార్యదర్శిగా పదవ అందుకుని చిట్టమూరుకు విచ్చేసిన ఆయనకు కన్వీనర్ కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత సత్కారాలు లభించాయి. చిట్టమూరు మండలంలో శనివారం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాశం సునీల్ కుమార్ పాల్గొని శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు నిర్వహించారు. మెట్టు గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న పాశం ఎల్లసిరి గ్రామంలో నిర్వహించిన జలహారతి కార్యక్రమం సందర్భంగా పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ చిట్టమూరు మండలంలో పార్టీ కన్వీనర్ కిషోర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేస్తున్నారని రానున్న కాలంలో జరిగే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా విజయం సాధించాలన్నారు. చిట్టమూరు మండలంలో అనేక రకాల భూ సమస్యలు నేటికీ దర్శనమిస్తున్నాయని వీటిని పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించమని ఎమ్మెల్యే సందర్భంగా అన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అనేక గ్రామాల నుండి సుమారు 111 అర్జీలు ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ప్రతి అర్జీకి అధికారులు బాధ్యతలుగా వ్యవహరించాలని అలాగే నిర్దిష్ట సమయంలో వారికి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఏది ఏమైనా చిట్టమూరు మండలంలో జరిగే ప్రతి కార్యక్రమం సూపర్ సక్సెస్ అవుతున్నప్పటికీ ఎందుకో మరి కిషోర్ నాయుడు నాయకత్వాన్ని అధిష్టానం పట్టించుకోకపోవడం పార్టీకి తీవ్ర నష్టంగా మారుతుంది అన్న తెలుగు తమ్ముళ్ల ఆలోచనలు మరింత బలపడుతున్నాయి.

## సూళ్లూరుపేటలో పోషన్ పక్వాడ వారోత్సావాలు



సూళ్లూరుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: దేశంలోని ప్రతి మహిళా గర్భిణీ స్త్రీలు చిన్నారులు పోషకాహార లోపంతో రోగాల బారిన పడకుండా సమతుల ఆహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూళ్లూరుపేట ఐసిడిఎస్ అధికారిని వంక జ్యోతి కిరణ్ సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఎనిమిదవ పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం అపరాజత హాస్పిటల్ శిశు రక్ష హాస్పిటల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపం అధికమించి ఆరోగ్యవంతంగా ఉండాలంటే సమ పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను దినసరి ఆహారంలో తీసుకోవాలని పేర్కొన్నారు.పోషకాహారాన్ని తీసుకోవడం వలన పుట్టే బిడ్డలు కూడా ఆరోగ్యంగా జన్మిస్తారని తెలియజేశారు. 3 నుండి 6 సం పిల్లల్లో మెదడు పెరుగుదల స్పీడ్‌గా ఉంటుంది. అందువల్ల పిల్లల చేతులకి ఫోన్లు ఇవ్వకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారిని వంక జ్యోతి కిరణ్ డాక్టర్ అపరాజిత, డాక్టర్ మాధురి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



సూళ్లూరుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో శనివారం మధ్యాహ్నం స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. లింగం పాడు గ్రామానికి చెందిన దివంగత తుమ్మల రామమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి తుమ్మల ఉమామహేశ్వరి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు జిల్లా లయన్స్ క్లబ్ రీజియన్ సెక్రటరీ కే.ఆదిశేషారెడ్డి, ప్రెసిడెంట్ బి.లలిత, సెక్రటరీ కె.అరుణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లబ్ సభ్యులు కె.రఘురామిరెడ్డి, బివి. అప్పారావు, ఆర్.రాధాక్రిష్ణరావు, పిజేసీరెడ్డి, సి.మురళీదర్, ఆర్.యం.వి. భాస్కర్ బాబు, అంకుల్ రావు, వంకా చంద్రశేఖర్, వి. సంగీత, దాత కుటుంబ సభ్యులు వంశీ క్రిష్ణ, ధనంజయ పాల్గొన్నారు.

## దివ్యాంగునికి ట్రై సైకిల్ పంపిణీ



సూళ్లూరుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ దాతృత్వంతో పట్టణంలోని సరసమ కట్టకు చెందిన వాయులూరు ముని య్యకు ట్రై సైకిల్‌ను శనివారం పంపిణీ చేశారు. ఇటీవల పదో తరగతి విద్యార్థులకు వేసవికాలం సందర్భంగా మజ్జిగను అందజేసిన సీఎం మురళి కృష్ణ దీంతో పాటు పరీక్ష సామగ్రిని అందజేసి తన దాతత్వాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం వికలాంగుడైన మునెయ్య పరిస్థితిని చూసిచలించిన ఆయన ట్రై సైకిల్స్‌ను బహుమతిగా అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకే కాకుండా పేదలను ఆదుకునేందుకు అప్పన్న హస్తం అందజేస్తున్న ఆయన సేవలను పలువురుప్రశంసిస్తున్నారు.

## కబ్జా కోరల నుంచి కాపాడండి



సూళ్లూరుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ లో కొంత మంది కబ్జాదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి సొంతం చేసుకోవాలని చూస్తున్నరని ఈ విషయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పట్టణ అధ్యక్షులు పొన్న కాటయ్య కోరారు. శనివారం వివాదాస్పద స్థలం వద్దకు వెళ్లి ఆ ప్రాంత వాసులను కలిసి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ స్థలంలో చిన్నపాటి వెంకయ్య స్వామి ధ్యాన మందిరాన్ని నిర్మించుకునేందుకు తమందరం సహకరిస్తామని అక్కడివారికి తెలిపారు. అలాగే ఈ స్థలంలో అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆయన వెంట బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బైరి పార్ధసారధిరెడ్డిలు ఉన్నారు.

## సూళ్లూరుపేటలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర



సూళ్లూరుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో శనివారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ నెల థీమ్ అయినటువంటి జల ధార జల హారతి కార్యక్రమంపై నాగరాజుపురంలోని జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య మాట్లాడుతూ జలధార జలహారతి కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి నిల్వ విధానాలను అమలు చేయడం, నీటి వృధాను నివారించడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంపొందించవచ్చని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు, కాలువలు, నీటి వనరులను శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. నీరే మనకు ప్రాణాధారమని, భూగర్భ జలాలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగరాజుపురం మున్సిపల్ వాటర్ ప్లాంట్ నందు నీరు వృధా పోకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థుల చేత అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



తడ,ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మండలంలోని మోడల్ ప్రైమరీ పాఠశాల తడ కండ్రిగ నందు పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రిటైర్ సురేంద్ర విద్యార్థు మూమెంటోలు మరియు ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు మల్లికార్జునరావు క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు హరిత బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ తడ కండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ ఉపాధ్యాయులు అనురాధ మాల కొండయ్య, రమేష్ కల్పన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనుపగుంట పాఠశాల వార్షికోత్సవం వేడుకలు

తడ ఏప్రిల్ 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని అనపగుంట మండల పరిషత్ పాఠశాల నందు శనివారం పాఠశాల వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు క్లస్టర్ ప్రధానో పాధ్యాయులు హరిత చేతులమీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థు లందరినీ మెడల్స్‌తో అభినందించారు. విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సహకారంతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుకన్య ఉపాధ్యాయులు సర్దార్ తెలియజేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



తడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: సూళ్లూరుపేట స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిడిపిఓ జ్యోతి కిరణ్ ఆదేశాలతో కాదలూరు అంగన్వాడి కేంద్రంలో 8వ పోషణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ శ్రీ నారాయణమ్మ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని గర్భవతులు, పిల్లల తల్లులు, తల్లి శిశు పోషణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇంటి వద్ద లభించే ఆకుకూరలు కూరగాయలు పండ్లు ఆహార పదార్థాలతో పిల్లలకు సరైన పోషణ అందించవచ్చునని తెలిపారు అధిక కొవ్వు కలిగిన చక్కెర ఉప్పు ఉన్న పదార్థాలు వాడకాన్ని తగ్గించాలని తెలియజేశారు. అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు గర్భవతులు బాలింతలు చిన్నపిల్లల తల్లులకు పాల్గొన్నారు.

## నిందితుడు అరెస్ట్

తడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మండలంలోని వాటంబేడు గ్రామానికి చెందిన పులి శంకరమ్మ, భర్త ఆదిశేషయ్యలు అదే గ్రామానికి చెందిన శ్రీదేవి కుమారుడు కోడి వెంకటేష్ తమ ఇంట్లో చొరబడి తలుపులు పగలగొట్టి వస్తువులు ధ్వంసం చేశాడని, తమని చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని తడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమకు రక్షణ కల్పించాలని కోరారు. తడ ఎస్సై కొండప్ప నాయుడు నిందితుడు కోడి వెంకటేష్‌ను శనివారం అరెస్టు చేశారు.

## అపరిచిత వ్యక్తులకు చందాలు ఇవ్వకండి : ఈవో



నాయుడుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: నాయుడుపేట నడిబొడ్డులో వెలిసియున్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ దేవత జాతర మహోత్సవం మే నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు అత్యంత వైభవముగా నిర్వహించుటకు దేవాదాయశాఖ చర్యలు తీసుకోనుంది. సదరు శ్రీపోలేరమ్మ జాతర మహోత్స వమును ఒక అవకాశంగా భావించి కొంతమంది అపరిచిత వ్యక్తులు పట్టణంలో అమ్మవారి పేరు చెప్పి చందాలు వసూలు చేస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో తెలియజేయడమైనది. ఎవరు కూడా అపరిచిత వ్యక్తులకు చందాలు ఇవ్వరాదని కార్యనిర్వహణాధికారి నవీన్ తెలిపారు. ఒకవేళ చందాలు ఇవ్వదలచిన వారు ఉంటే దేవస్థాన కార్యాలయంను సంప్రదించి చందాలు చెల్లించి తగు రసీదు పొందవలసినదిగా కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ తెలిపారు.

## వాకాడు మండలంలో స్వర్ణ ఆంధ్ర

**- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ**




వాకాడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఎంపిడిఓ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో వాకాడు మండలంలో విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వాకాడు గురుకుల పాఠశాలలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క అంశం వాటర్ పాజిటివ్ ఆంధ్ర, ఇది నీటి సంరక్షణ, స్థిరమైన వినియోగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ స్వీకరించి, పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంపీడీఓ ప్రసంగిస్తూ, నీటి సంరక్షణ అత్యంత అవసరమని వివరించి, దైనందిన జీవితంలో బాధ్య తాయుతమైన అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ2), డిప్యూటీ ఎంపీడీఓ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పరిశుభ్రమైన, నీటి భద్రత కలిగిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ కలసి కృషి చేయాలనే సంకల్పంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, ఎంఈఓ నసీం అలీ, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయొద్దు : టౌన్ సిఐ



నాయుడుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ప్రస్తుతం ఐపిఎల్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో యువత బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలుకు పాల్పడుతే అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాని తిరుపతి జిల్లా నాయుడు పేట అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరికలు జారీ చేశారు. నాయుడుపేటలోని అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఐపీఎల్ సీజన్ నడుస్తున్న క్రమంలో బెట్టింగ్ లకు పాల్పడిన కుటుంబలను వీధిన పడేలా చేస్తున్నారన్నారు. ముఖ్యంగా యువత ఈ బెట్టింగ్ ఉబిలో ఇరుక్కుని తమ జీవితాలను ఆదిలోమీ ముగించుకుంటున్నరన్నారు. యువత అలాంటి బెట్టింగ్లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. మైనార్లకి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేసవి సెలవులు రానున్న నేపథ్యంలో పిల్లలను బావులు, చెరువుల వద్దకు వెళ్లానివ్వకుండా చూసుకోవాలని సూచించారు.

## మత్స్యకారుల భరోసాకు ప్రక్రియ పేర్లు నమోదు



వాకాడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: మత్స్యకారుల వేట నిషేధ కాలంలో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మత్స్యకారుల భరోసా పథకం ద్వారా అధికారులు వేగవంతంగా ప్రక్రియ మొదలు పెట్టడం జరిగిందని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి జి. రఘు అన్నారు. శనివారం మండలంలోని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రఘు ఆధ్వర్యంలో తూపిలిపాలెం, కొండూరు పాలెం, పూడిరాయిదొరువు, మొనపాలెం, శ్రీనివాసాపురం, అంజనాపురం, నవాబుపేట, తదితర గ్రామాలలో పర్యటించి మత్స్యకారుల బోట్లకు మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు సుమారు 328 బోట్లకు గాను 1590 మంది మత్స్యకారులను గుర్తించామని ఇంకా ఎవరైనా ఉన్నావారు తమ దృష్టికి తీసుకొస్తే మత్స్యకారులకు భరోసా ఇప్పించేందుకు తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రఘు తెలిపారు. వాకాడు, చిట్టమూరు మండలాల్లో కొత్తగా మత్స్యకారుల బోట్లు ఉన్నా, నమోదు చేసుకోవాలన్నా వెంటనే తమ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

## పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**




వెంకటగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. వెంకటగిరి పట్టణములోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 52 మంది లబ్ధిదారులకు రూ. 55 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. సహాయాన్ని డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి రూరల్ మండలాలకు చెందిన వారికి చెక్కులను పంపిణీ చేశారు.రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్లతో సీఎం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏ ఒక్క పేదవాడికి కనీసం పది వేల రూపాయల వైద్య సహాయం కూడా అందని దుస్థితిని ఆయన గుర్తుచేశారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాలతో పాటు తిరుపతి మరియు తిరుమలకు కూడా తాగునీరు, సాగునీరు అందించే బృహత్తర ఆల్తురుపాడు ప్రాజెక్టుకు రూ. 679 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షులు అవ్వారు సత్యనారాయణ , మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, దక్కిన మండల పార్టీ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, నాయకులు మురళి గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా జనగణన నిర్వహించాలి



వెంకటగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: జనగణన పక్కాగా నిర్వహించాలని తాసిల్దార్ శిరీష తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జనగణన పై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరిం చాలని తెలిపారు. అందరు వద్ద స్వీయ వివరాలు సేకరించాలని సూచించారు. ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జనగణనను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని తెలిపారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ, చలివేంద్రం ఏర్పాటు

వెంకటగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: వేసవికాలంలో ప్రయాణికులు, పాదచారులకు ఇబ్బంది లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీటి అందిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద పురపాలక సంఘం కార్యాలయం వారు ఏర్పాటు చేసిన చలివేంద్రమును ఎమ్మెల్యే ప్రారంభించారు. కమిషనర్ ఈగ కిరణ్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన కూడలిలలో పురపాలక సంఘం ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు పాఠశాలలకు ఇబ్బంది లేకుండా తాగునీటి అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, టిడిపి నాయకులు శ్రీనివాసులు, ఆనంద్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి

**- ఏఎంసీ ఛైర్మన్ పునుగొటి విశ్వనాథం**



వెంకటగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నట్లు ఏఎంసీ ఛైర్మన్ పునుగొటి విశ్వనాథం తెలిపారు. పట్టణంలోనే కుమ్మరి గుంట చెరువులో జల ధార జల హారతి కార్యక్రమాన్ని ఏఎంసీ ఛైర్మన్ ప్రారంభించారు. చెరువులను అభివృద్ధి చేసి సాగు నీటిని రైతులకు పుష్కలంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆల్తూరుపాడు రిజర్వాయర్ కూడా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చొరవతో 625 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమ అధ్యయంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. చెరువులో కంపచెట్లను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఈగ కిరణ్, మేనేజర్ సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్వానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు - అవస్థల్లో రోగులు

వెంకటగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు కనీస సౌకర్యాలు కూడా లేవని వైసిపి ఆర్టిఐ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు ఆరి శంకరయ్య తెలిపారు. ఆస్పత్రులకు 24 గంటలు కడుపు నొప్పితో వచ్చే వారికి ఇక్కడ చికిత్స చేయకుండా తిరుపతి నెల్లూరు నుండి పట్టణాలకు పంపి వేస్తున్నట్లు తెలిపారు. హార్ట్ ఎటాక్ వస్తే ఇంజక్షన్ ఉచితంగా చేస్తున్నట్లు చెప్పున్నారు కానీ ఎవరికి వేశారు. ఎన్ని వేశారు అని వివరాలు వెల్లడించడం లేదన్నారు. కాజీపేట, బంగారుపేట వద్దన్నా ఆస్పత్రిలలో రోగులకు కనీస వసతులు కూడా లేవు అన్నారు. ప్రభుత్వ అన్ని వసతులు కల్పించినట్లు చెబుతున్న ఇక్కడ అవి ఏమి కనిపించడం లేదన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## 18 కోట్ల రూపాయలతో మండలంలో చెరువుల అభివృద్ధి

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**

బాలాయపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: 18 కోట్ల రూపాయలతో మండలంలో చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.మండలం గాజులపల్లి రెడ్డిగుంట చెరువు జంగిల్ క్లియరెన్స్ పనులను వెంకటగిరి శాసనసభ్యులు రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.3లక్షల 25 వేల రూపాయలతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో 127 పనులను రూ.6.21 కోట్లతో చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. బాలాయపల్లి మండలంలో 18 కోట్ల రూపాయలతో చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చెరువులను పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చెరువులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. దక్కిలి మండలం ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను ఈ నెలాఖరు లోగా టెండర్లు పిలిచి మే నెలలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లాలకు తాగునీరు అందిస్తామన్నారు. నీరు పుష్కలంగా ఉండేందుకు రైతులకు సాగునీరు అందించేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పలు సమస్యలపై గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. గాజులపల్లి లో ఓ బాలుడికి ట్రై సైకిల్ కావాలని వేడుకొన్నారు. అందిస్తామని ఎమ్మెల్యే వారికీ హామీ ఇచ్చారు. ముందుగా ఎమ్మెల్యేను ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు రావి సత్యం నాయుడు, టిడిపి నేతలు దాసరి కోటేశ్వర రావు, దాసరి రాజ గోపాల్ నాయుడు, సివికెనాయుడు, మాధవయ్య నాయుడు, ఈఈ బాపిరెడ్డి, ఏఈలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, జాహిద్, టిడిపి నేతలు అధికారులు సన్మానించారు. ఈ ప్రారంభోత్సవంలో ఎంపీడీవో నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ సింగంశెట్టి భాస్కర రావు, ఆది వెంకట కృష్ణారెడ్డి, మల్లెమాల గోపి కృష్ణారెడ్డి, కోటేశ్వరరావు, మస్తాన్ నాయుడు, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, కూని శ్రీహరి, మారెళ్ళ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 14,15,16 తేదీల్లో గంగ జాతర

**గంగచాటుకు సన్నాహాలు ..గుండుబావిలో జలశుద్ధి**



పలమనేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: పలమనేరులో ప్రతిఏటా అత్యంత వైభవంగా జరిగే గంగజాతరకు సర్వం సిద్ధమైంది. ఏప్రిల్ 14,15,16 తేదీల్లో గంగ జాతర నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 30న గంగచాటు ఉంటుంది. చాటు రోజున అమ్మవారి కలశాలు శుద్ధి చేయడానికి గుండుబావి జలశుద్ధి కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు గుండుబావిలో చెత్త చెదారం పాచి తొలగించి నీటిని శుద్ధి చేశారు. 14న గంగమ్మ శిరస్సు ఊరేగింపు, 15న గంగజాతర, అమ్మవారి విశ్వరూప దర్శనం, 16న జలధి ఉత్సవంతో జాతర ముగుస్తుంది. మూడు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలు ఈ ప్రాంత ప్రజలకు కన్నుల పండుగే. చుట్టుపక్కల మండలాలు గ్రామాలతో పాటు తమిళనాడు, కర్నాటక నుండి కూడా ప్రజలు ఈ ఉత్సవాలు చూడడానికి అధిక సంఖ్యలో తరలి వస్తారు. గంగచాటు రోజున రాత్రి 10 గంటలకు గంగమ్మగుడి వద్ద మేళతాళాలు, బ్యాండు వాయిద్యాలు, నయాండి డ్యాన్సులు, పిల్లన గ్రోవులు, కోలాటములతో ఊరేగింపు ప్రారంభమౌతుంది. అమ్మవారి మూల విగ్రహం నుండి కలశాలు తీసుకొని గంగమ్మగుడి వీధి, బజారువీధి, మదనపల్లె రోడ్డు మీదుగా రాత్రి 12 గంటకు ఊరేగింపు గుండుబావి చేరుతుంది. కలశాలను గుండుబావి నీటిలో శుద్ధి చేసి సంప్రోక్షణ పూజలు చేసి తిరిగి ఊరేగింపు గంగమ్మగుడి చేరుతుంది. అనంతరం అమ్మవారికి పూజలు చేసి గంగజాతర జరుపుతున్నట్లు పట్టణ నలుమూలలా చాటింపు వేస్తారు. అప్పటి నుండి 15 రోజుల పాటు జాతర ఉత్సవాలు ఉంటాయి, జాతర వరకు ప్రతిరోజూ మారెమ్మగుడి వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు నైవేద్యాలతో పూజలు చేసి చీరలు సారెలు సమర్పిస్తారు. కోళ్ళు, పొట్టేళ్ళు మేకపోతుల బలిదానాలు యథేశ్చగా ఉంటాయి. భక్తుల సౌకర్యార్థం రాత్రిళ్ళలో వీధినాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గంగమ్మగుడి ఎదురుగా గంగమ్మతోపులో ఇప్పటికే వివిధ రకాల దుకాణాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

## సమర్థవంతమైన కమిషనర్‌గా విధులు నిర్వహించిన మౌర్య

**కలెక్టర్, ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు...**



తిరుపతి, ఏప్రిల్ 18ప్రభాతవార్త: తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఎన్.మౌర్య ఎంతో సమర్థవంతంగా పనిచేశారని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మెటర్నిటీ సెలవుపై వెళుతున్న కమిషనర్ ఎన్.మౌర్యకు శనివారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి వంటి మునిసిపాలిటీ కి కమిషనర్ గా పనిచేయడం సవాళ్ళతో కూడినదని తెలిపారు. ఎక్కడా చిన్న పొరపాట్లకు తావివ్వకుండా కమిషనర్ గా మౌర్య సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణలో అద్భుతంగా పనిచేయించి రాష్ట్రపతి చేతులు మీదుగా అవార్డు తీసుకున్నారని తెలిపారు. పెద్ద పెద్ద ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి కార్పొరేషన్ కు మంచి పేరు తెచ్చారని తెలిపారు. కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ తిరుపతి శ్రీవారి పాదాల చెంత పనిచేయడం అదృష్టమని, విధులు సక్రమంగా నిర్వహించేందుకు అందరి సహకారం మరువలేనిదని తెలిపారు. కమిషనర్, తుడా వి.సి, కమిషనర్ గా విధులు నిర్వహించిన సమయంలో కలెక్టర్ తనకు ఎంతో సహకారం అందించారని తెలిపారు. నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు చక్కగా పనిచేశారని అన్నారు. పలువురు అధికారులు కమిషనర్ పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ. లు, ఏసీపీ లు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొని కమిషనర్ ను ఘనంగా సన్మానించారు

# శ్రీకాళహస్తి డివిజన్

## నేటి నుంచి గుడిమల్లం ఆలయ కుంబాభిషేకం

ఏర్పేడు,ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురా మేశ్వరాలయంలో నేటి నుంచి ఆలయ కుంబాభిషేకం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లులో ఇటు ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఇఒ రామచంద్రారెడ్డిలు పరుగులు తీస్తున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులతోనూ, అలాగే గ్రామస్తులతో సమన్వయం చేసుకుంటూ భాగస్వాముల్ని చేస్తూ ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. ఆదివారం వినాయకుని పూజలతో కుంబాభిషేకం ప్రారంభమౌతుంది. మొదటి రోజు పూజలకు 8వేదికలు 30మంది రుత్వికులతో ప్రారంభం అవుతుంది.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లును పూర్తిచేసారు. ఓ వైపు ఎండ దడపుట్టిస్తున్నా చైర్మెన్,ఇఒ లెక్క చేయక చక చకా పనులు పూర్తి చేయటానికి పరుగులు తీస్తున్నారు. ఇప్పటికే దక్షిణ భారత దేశంలోని పీఠాధిపతులు ప్రముఖులను కలసి ఆహ్వానించారు. భాగస్వాములు కావాలని కోరారు. దాతలను ఆహ్వానించారు.

**విష్ణుకెమికల్స్ విరాళం రూ.5లక్షలు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు ఆలవాలంగా ఉంది. ఈ నేపథ్యంలో శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుంబాభిషేకానికి సంబంధించి పారిశ్రామిక వేత్తలను భాగస్వాములు కావాలని సూచించారు.ఈ నేపథ్యంలో శనివారం విష్ణుకెమికల్స్ అధినేత చెరుకూరి కృష్ణమూర్తి, ఆయన సతీమణి మంజులలు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మతో ఆలయంలో పూజలు జరిపించుకున్నారు. తరువాత చైర్మెన్ గిరినాయుడు, ఇఒ రామచంద్రారెడ్డిలకు రూ.5లక్షల చెక్కును విరాళంగా అందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆది నుంచి విష్ణుకెమికల్స్ నిర్వాహకులు ముందంజలో ఉంటున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో మొట్టమొదట ఏసి ఏర్పాటుకు సుమారు పాతిక సంవత్సరాల క్రితం రూ.10లక్షల విరాళంలో అందించారు. గుడిమల్లం ఆలయానికి విరాళం అందించిన కృష్ణమూర్తి దంపతులను వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనం అందించి స్వామి అమ్మవార్ల తీర్ధ ప్రసాదాలను అందించారు.

## మున్సిపల్ టెండర్లకు ముందుకు రాని కాంట్రాక్టర్లు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పురపాలకసంఘం నిర్వహిస్తున్న పలు అంశాలకు సంబంధించిన టెండర్లుకు కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేదు. ఈ నేపథ్యంలో మళ్లీ మళ్లీ టెండర్లు నిర్వహిస్తున్నారు. శనివారం కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయాలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ నేపథ్యంలో మూడు సార్లు పిలిచినా ముందుకు రాక పోవటంతో ముత్యాలమ్మగుడివీధిలోని మాంసం మరియుచేపల మార్కెట్, జంతువధ శాలకు సంబంధించి ఈ నెల 21న రెవెన్యూ విభాగంలో వేలం పాటలు నిర్వహించుటకు ఆదేశించినట్లు వివరించారు. సాయంత్రం 4గంటలకు వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. వైయస్‌ఆర్ సర్కిల్ వద్ద ఉన్న పిఎంఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని 1,2,3,34,35,38,సినిమావీధిలోని షాపు రూం5,7,10,11,12,15,42,45,47లను మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు కొత్తపేటలోని షాపు నెంబర్ 19,20గదులకు ఈనెల 22న వేలం పాటలు నిర్వహించనున్నట్లు వివరించారు.22 ఉదయం 11గంటలకు వేలం పాటలు నిర్వహించనున్నట్లు కమిషనర్ భవాని ప్రసాద్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

తొట్టంబేడు ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మనబడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెలగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య , సిబ్బంది శనివారం ఆవాస ప్రాంతాలలోని గుండెలుగుంట , విరుపాక్షిపురం, పెద్దగుంట ,గ్రామాల్లో ఆరో తరగతి లో చేరే విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను గురించి వివరించారు .ఎలాంటి ఫీజులు లేకుండా ప్రభుత్వం ఉచితంగా విద్యను అందిస్తుంది. పాఠశాలలో ఇంగ్లీష్ బోధన జరుగుతుంది .పిల్లల రక్షణ బాధ్యత వహిస్తామని తెలియజేశారు.ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సి ఆర్ సి విద్యార్థుల రికార్డ్ షీట్లను ఫీడింగ్ హైస్కూల్ అయినా జడ్.పి.హెచ్.ఎస్ గుండెలగుంటకు చేర్చవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి ఎల్ మూర్తి, చెంచయ్య, భాస్కరయ్య, మునీశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఢిల్లీ బాబు, రమేష్ రెడ్డి, రమాదేవి సిఆర్పి ధన శంకర్, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, రాజ్ కిరణ్, గుండెలు కుంట హెచ్ఎమ్, మధుసూదన్ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్చండి

శ్రీకాళహస్తి రూరల్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మండలం బివి పురం గిరిజన కాలనీలో పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల భవిష్యత్తు తీర్చబడుతుందని నాణ్యమైన విద్య పౌష్టికాహారం ఉచిత పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజనం పథకం తల్లికి వందనం తదితర ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందిస్తున్నారని ప్రతి బిడ్డను బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఇంటింటా కరపత్రములు ప్లే కార్డ్స్ చేతపట్టి ప్రభుత్వ విద్య ఉచిత విద్య ప్రభుత్వ బడి అందరి బడి ఎక్కడికో ఎందుకు దండగా మన ఊరిలో ప్రభుత్వ బడి ఉండగా పిల్లలందరినీ చదివిద్దాం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం ఆడపిల్లలు చదువు దేశానికి వెలుగు ప్రభుత్వ పాఠశాల ప్రగతికి బాట నినాదాలు చేస్తూ తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రగతి కోకన్వీనర్ రామచంద్ర అంగన్వాడి టీచర్ పద్మ బి వి పురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయ కుమారి ఉపాధ్యాయులు మధుసూదన్ గ్రామస్తులు గ్రామంలో ఇంటింటా తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు.

## వడ్డిమిట్టలో నిర్బంధ తనిఖీలు

రేణిగుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు శనివారం ఉదయం రేణిగుంట పట్టణంలోని వడ్డిమిట్ట ప్రాంతంలోఅర్బన్ సీఐ జయచంద్ర, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఈగల్ టీం సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. వేణుగోపాల్ పురాన్ని పోలీసులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా చుట్టుముట్టారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో పోలీసులు తమ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు ఆ ప్రాంత వాసులకు ధైర్యం చెప్పి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రికార్డులు సరిగా లేని 11 మోటార్ సైకిళ్లను గుర్తించారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గంజాయి తదితర మాదక దవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దన్నారు. మొబైల్ లో వచ్చే లింకులను క్లిక్ చేయొద్దని చెప్పారు. రేణిగుంట పట్టణంలో రోజురోజుకీ జనాభా పెరిగిపోతున్న కారణంగా ఆగంతకుల సంచారం అధికంగా ఉండే అవకాశం ఉందని ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తనిఖీల్లో అర్బన్ ఎస్సైలు ధర్మారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులు పాల్గొన్నారు..

## ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికులకు శుభవార్త

తిరుపతిరూరల్, ఏప్రిల్ 18ప్రభాతవార్త:

ఆంధ్ర రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (ఎపిబిఒసిడబ్ల్యుడబ్ల్యు) ద్వారా వివిధ అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివాహ కానుక పథకం – రూ.20,000, ప్రసూతి ప్రయోజన పథకం – రూ.20,000, సహజ మరణ సహాయం – రూ. 60,000, అంగవైకల్యం భృతి – రూ.20,000, పైన పేర్కొన్న 4సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందుటకు తమ సమీపంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 1-3-26 తర్వాత నుండి జరిగిన వివాహాలు, ప్రసూతి, సహజ మరణంకు వర్తిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఒక్క నీటి బొట్టు వృధా చేయొద్దు...

రేణిగుంట ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ప్రతి నీటి బొట్టును వృధా చేయ కుండా ఒడిసి పటాల్సిన ఆవశ్యకత ఉందని రేణిగుంట ఎంపీ డీవో రవి చంద్ర పిలుపు నిచ్చారు. రేణిగుంట ఎంపీడీవో కార్యా లయ సమావేశ భవనంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా జలధార జల హారతి 100 రోజుల కార్యక్రమం పై ఎంపీడీవో రవిచంద్ర అధ్యక్షతన శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయితీలలో చెరువులు ,గుంటలు, వాగులు, చెక్ డాంలను ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల సిబ్బంది గ్రామ సచివాలయాల సర్వేయర్లతో పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీడీవో తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న జల వనరులను ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి కాపాడుకోవాలని చెప్పారు. వర్షాల వల్ల ప్రవహించే నీటిని చెక్ డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవాలన్నారు. గ్రామ సర్వేయర్లు తమ గ్రామాల్లో సర్వేలు నిర్వహించి నీరు ఉన్న ప్రాంతాన్ని గుర్తించి వాటిని అన్యాక్రాంతం కాకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. చెరువు కట్టల మరమ్మత్తులు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నాగరాజు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, సచివాలయాల అధికారులు సిబ్బంది, సర్వేయర్లు పాల్గొన్నారు...

## పుట్టగొడుగుల పెంపకం రైతులకు లాభం...

రేణిగుంట ఏప్రిల్ 18 ప్రభాతవార్త




రైతులు పుట్టగొడుగులు పెంపకం వల్ల ఎక్కువ లాభాలు పొందవచ్చునని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. రేణిగుంట మండలం చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో గత మూడు రోజులుగా పుట్టగొడుగుల పెంపకంపై నిర్వహించిన శిక్షణ శనివారం ముగిసింది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన రైతులు శిక్షణలో పాల్గొన్నారు. పుట్టగొడుగుల పెంపకం వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో పుట్టగొడుగులకు విపరీతమైన గిరాకీ ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసిన రైతులందరికీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ దివ్య, డాక్టర్ అనూష పాల్గొన్నారు.

## నేడే శ్రమదానంతో రోడ్డు పనులు..

రేణిగుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రైల్వే అధికారులు స్పందించకపోవడంతో ప్రజల సహకారంతో తామే రోడ్డు వేసుకుంటున్నామని సిపిఐ పార్టీ కార్యదర్శి వైయస్ మణి అన్నారు. శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని రేణిగుంట శ్రీనివాస కాలేజ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేత కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆదివారం ఉదయం 9 గంటలకు వామపక్ష సభ్యులు వైసిపి నేతల సహకారంతో శ్రమదానం చేసి రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి తాత్కాలిక రోడ్డు వేసుకుంటామని తెలిపారు. రేణిగుంట వాసులంతా స్వచ్ఛందంగా శ్రమదానంలో పాల్గొని రోడ్డు ఏర్పాటుకు సహకరించాలని సిపిఐ పార్టీ రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మణి పిలుపునిచ్చారు.

## పేదవారు జరుపుకునే రాహుకేతు పూజల రద్దు తగదు

ఇఒకు వినతి పత్రం అందించిన బిజెపి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజలను రద్దు చేస్తూ ధర్మకర్తల మండలి తీసు కున్న నిర్ణయం సరైంది కాదని దానిని యథాతథంగా కొనసాగించాలని శనివారం శ్రీకాళహస్తి బిజెపి నాయకులు ఇఒ బికె వెంకటేశులును వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సూచనలతో వినతి పత్రం సమర్పించామని వివరించారు. ఆయన మాట్లాడుతూ రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజలను నిరుపేద భక్తుల కోసం రూ.750,1500ల పూజలను మధ్యతరగతి కోసం తరువాత రూ.2500,5000ల పూజలు ధనికుల కోసం ఏర్పాటు చేయబడిందని వివరించారు. రూ.500ల పూజలను రద్దు చేయటాన్ని బిజెపి వ్యతిరేకిస్తుందని వివరించారు.ధర్మకర్తల మండలి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తాము ఇఒను కోరినట్లు వివరించారు.అలా చేయని పక్షంలో తమ పార్టీ సనాతన ధర్మం కోసం, సామాన్యభక్తుల మనోభావాలకు అనుగుణంగా పార్టీ నిర్ణయం మేరకు కొనసాగుతామని సుబ్రమణ్యం రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమాల్లో మేళాగారం సుబ్రమణ్యం రెడ్డితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆర్ హరీష రెడ్డి,చిలకారంగయ్య, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ ఉపాధ్యక్షురాలు రామ్ ఉమాసింగ్, పట్టణ కార్యదర్శి కోనేటి అయ్యప్ప, జీవి అమర్‌నాథ్, తానికొండ్ల భరత్ నాయుడు, పుణ్యం ఢిల్లి కుమార్‌రెడ్డి, మద్దు వాసుయాదవ్, ఇమ్మిడి శెట్టి మోహన్,కృష్ణారెడ్డి, కొండమిట్ట రవి, చందు,యశ్వంత్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. కొసమెరుపు ఏమిటంటే ధర్మకర్తల మండలి సమావేశం జరిగినపుడు ఇద్దరు బిజెపి సభ్యులు ఉన్నారు.కానీ సమావేశంలో వారు పెదవి విప్పలేదు.బయట పార్టీ ఆందోళన.

## దారినే మూసేస్తున్నా పట్టించుకోరా?

తొట్టంబేడు,ఏప్రిల్ 18 ప్రభాతవార్త



కొందరు ఆక్రమార్కులు దారులనే మూసేస్తూ ఆక్రమించుకుంటుంటే రెవెన్యూశాఖ ఎందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.ఆక్రమణకు సంబంధించి ఎంఎల్ఏ ఆదేశించినా అధికారులు పట్టించుకోరు. ఆక్రమణ దారులు రెచ్చిపోతున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మార్గం మధ్యలో నాపరాళ్ళు నాటుతూ క్రమంగా కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈదుల గుంట కాలనీ పరిదిలోని రోడ్డు పక్కన ఈ స్థలం ప్రజల వినియోగానికి సంబంధించినదని, ముఖ్యంగా ప్రార్థనలకు వెళ్ళే భక్తులకు ఈ మార్గం కీలకమని వివరిస్తున్నారు. ఇటీవల కూడా నాపరాళ్ళతో మార్గన్ని అడ్డగించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణలను ఆర్టికట్టాలని కోరుతున్నారు.

## కజారియా కార్మికులకు అగ్నిప్రమాదాలపై అవగాహన

తొట్టంబేడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం పరిశ్రమలకు నిలయంగా మారింది.ఈ నేపధ్యంలో శనివారం కజారియా పరిశ్రమలో అగ్నిమాపక అధికారి సారధ్యంలో వారోత్సవాల్లో భాగంగా కార్మికులకు అగ్నిప్రమాదాలపై అవగా హనకార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్ర మాలకు తిరుపతి జిల్లా అగ్నిమాపక అధికారి జే.రమణయ్య ముఖ్యఅతిధిగా హాజర య్యారు. కార్యాక్ర మాలను శ్రీకాళహస్తి అగ్నిమాపక అధికారి ఎన్ నాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది నిర్వహించారు.కజారియా సిరామిక్స్‌లో వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. ఇక్కడ వేసవి కాలం అగ్నిప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుంది. ఒక వేళ అలా జరిగినపుడు కార్మికులు,పారిశ్రామికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన ఉండాలని భావించి ఇక్కడ ఏర్పాటు చేసారు.ఆయిల్ ఫైర్ ఎలక్ట్రికల్స్ ఫైర్ ప్రమాదాల్లో ఎవరైనా చిక్కుకుంటే వారిని సురక్షితంగా ఎ లా బయటకు తీసుకురావాలి అనే అంశాన్ని డెమాన్స్ట్రేషన్ ద్వారా తెలిపారు. దట్టమైన పొగల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలి? అనే అంశాలకు సంబంధించి కార్మికులకు చక్కగా వివరించారు. వారికి ముందుజాగ్రత్తగా కరపత్రాలను కూడా అగ్నిమాపక అధికారులు వివరిస్తూ అవగాహన కల్పించారు.

## పాలీసెట్ హాల్‌టికెట్లు విడుదల..

పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులు

తిరుపతి విద్య, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పాలీసెట్ 2026 ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం హాల్‌టికెట్లను విడుదల చేశారు. రాష్ట్ర సాంకేతిక విద్యామండలి కార్యదర్శి ఈ మేరకు ప్రకటన చేశారు.అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్ :// పాలీసెట్ ఏపీ డాట్ ఏపీ డాట్ జీ ఓ వి డాట్ ఇన్ ద్వారా లేదా మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే తమ హాల్‌టికెట్లు పొందాలని సూచించారు.ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాలీసెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని, అవసరమైన పత్రాలు వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు.

## ప్రతిభావంతులను సన్మానించిన ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీ పురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటి విద్యాసంస్థకు గుర్తింపు తెచ్చారని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హిందీ సేవా సదన్ మహా విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి విశిష్ట హిందీ ప్రతిభ రత్న అవార్డు-2025 కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, శాలువలతో ఘనంగా సన్మానించారు. 7వ తరగతికి చెందిన ఎస్.వైష్ణవి, డి.కీర్తి, 9వ తరగతి విద్యార్థినులు డి.కీర్తన, జె.లక్ష్మి ప్రవంతి, 8వ తరగతికి చెందిన కె.ప్రేమలత, 6వ తరగతి విద్యార్థి డి.దేవిశ్రీ ప్రసాద్‌లు ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. విద్యార్థులను రాష్ట్ర స్థాయికి సిద్ధం చేసి ఉత్తమ శిక్షణ ఇచ్చిన హిందీ ఉపాధ్యాయురాలు అనితను కూడా ఎమ్మెల్యే ప్రశంసించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు బాషా నైపుణ్యంలో రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల కృషితో పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెరిగాయని, రాబోయే విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీల్లో కూడా సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీసిటీలో శ్రీవాణి ఉగాది పురస్కారాల వేడుక

పలువురి ప్రముఖులకు పురస్కారాల ప్రదానం

సత్యవేడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:




తెలుగు ఉగాదిని పురస్కరించుకుని ఏటా శ్రీసిటీలో నిర్వహించే ఉగాది పురస్కారాలు కార్యక్రమాన్ని శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలకు చెందిన నలుగురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలను అందజేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి చేతుల మీదుగా ప్రముఖ పద్యనాటక కళాకారులు డా. మీగడ రామలింగస్వామి, హరికథ భాగవతార్, డాక్టర్ ముప్పవరపు సింహాచల శాస్త్రి, ఆధ్యాత్మిక వేత్త కందాడై సెల్వన్, జానపద కవి గాయకులు పొల్లూరు జగన్నాథం పురస్కారాలను అందుకున్నారు. విశాఖపట్నంకు చెందిన కళారత్న డా. మీగడ రామలింగ స్వామి 47 ఏళ్లుగా తెలుగు పద్యనాటక రంగంలో కవి, నటుడు, దర్శకుడు, గాయకుడు, రచయితగా విశిష్ట సేవలు అందించారు. గుంటూరు వాసి తిరుపతి ఎస్వీ సంగీత కళాశాల మాజీ ప్రధానాచార్యులు ముప్పవరపు సింహాచల శాస్త్రి హరికథలో నాలుగు దశాబ్దాల అనుభవం, రామాయణం, కర్ణాటక సంగీతంలో ప్రావీణ్యులు. ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు, మంగళం పాడుకుచెందిన కందాడై సెల్వన్ 36 సంవత్సరాల ఉపాధ్యాయ సేవ అనంతరం దివ్య ప్రబంధాన్ని తెలుగులోకి అనువదిస్తూ గ్రామీణ ప్రజలకు శ్లోకాలు, స్తోత్రాలు బోధిస్తున్నారు. తిరుపతి జిల్లా వరదయ్యపాళెం నివాసి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రజాకవి, గాయకుడు అయిన పొల్లూరు జగన్నాథం జానపద గాయకులుగా సుపరిచితులు, ఏఐఆర్, ఈటీవీ మాధ్యమాల్లోను తన కార్యక్రమాలు ప్రసారమై గుర్తింపు పొందారు. కార్యక్రమంలో శ్రీసిటీ ఉద్యోగులు, వారి కుటుంబీకులు, పరిసర గ్రామాలతో పాటు సూళ్లూరుపేట, శ్రీహరికోట, చెన్నై నుంచి పలువురు సాహిత్యప్రియులు పాల్గొన్నారు. శ్రీసిటీ పీఆర్‌వో పల్లేటి బాలాజీ కార్యక్రమ ప్రయోక్తగా వ్యవహరించారు.

## ఓవర్ లోడింగ్, పర్మిట్ లేని టిప్పర్ వాహనాలపై ఎంవీఐ కొరడా

4,54,560 రూపాయలు జరిమానా

సత్యవేడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడింగ్ పన్ను చెల్లించకుండా పర్మిట్ లేని టిప్పర్ వాహనాలపై పుత్తూరు మోటారు వాహ నాల తనిఖీ అధికారి పి. చంద్రశేఖర్ కొరడా జులు పించారు. శనివారం సత్యవేడు ప్రాంతంలో తమిళనా డుకు గ్రావెల్ తరలిస్తున్న పలు వాహనాలను పుత్తూరు ఎంవీఐ చంద్రశేఖర్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా తనిఖీలునిర్వహించారు. అధిక లోడ్‌తో ప్రయాణిస్తున్న వాహనాలు, చెల్లుబాటు అయ్యే పర్మిట్‌లేకుండా వాహన పన్ను చెల్లించకుండా రహదారులపై నడుపుతున్న పలు టిప్పర్ వాహనాలు పట్టు పడడంతో కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి 4,54,560 రూపాయలను జరిమానా విధించినట్టు ఈ సందర్భంగా పుత్తూరు ఎంవీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. అతివేగం చేయకుండా,నియమిత వేగపరిమితిని పాటించాలన్నారు. గ్రామాల గుండా ప్రయాణించే సమయంలో గ్రామ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ధూళి, శబ్ద కాలుష్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టిప్పర్ వాహన యజమానుల ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా, బాధ్యతతో వాహనాలను నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహిళా బిల్లుని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించడం దురదృష్టకరం

విజయపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో మహిళలకు తగిన గౌరవం, అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన మహిళా బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించడం దురదృష్టకరమని చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు పేర్కొన్నారు. శనివారం విజయపురంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూప్రతిపక్ష పార్టీలు మహిళల పట్ల చిన్నచూపు చూస్తున్నారనడానికి ఇది ఒక నిదర్శ మన్నారు. మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నించారు. మహిళల అభివృద్ధి కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు వారి చర్యలు స్పష్టం చేస్తున్నాయన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు న్యాయం చేయడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత, కాబట్టి ప్రతిపక్ష పార్టీలు తమ వైఖరిని మార్చుకుని మహిళా బిల్లుకు మద్దతుకు పునరాలోచించాలని కోరారు.

## స్కౌట్స్ మాస్టర్లకు సర్టిఫికేట్లు

శ్రీకాళహస్తి ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తికి సంబందిం చిన స్కౌట్స్ మాస్టర్లు, అడ్వాన్స్ కోర్సు సర్టిఫి కేట్‌ను శనివారం అందించారు.శ్రీకాళ హస్తి లోని ఆర్‌పిబియస్ జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 2 నుంచి 8వ రకు జిల్లా స్థాయి స్కౌట్స్ మాస్టర్ల అడ్వాన్స్ కోర్సు శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు జిల్లా కమిషనర్ టి.రమేష్‌బాబు శనివారం సర్టిఫికేట్లను అందించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి జి.విజయకుమార్‌తో పాటు స్కౌట్స్ మాస్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్‌మాట్లాడుతూ స్కౌట్స్‌యూనిట్ ఉన్న ప్రతి పాఠశాలలో విద్యార్థులతో స్కౌట్ మాస్టర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాని హుందాతనం పాటించాలి

### -వైయస్సార్ సిపి నేతల సూచన

తిరుపతిరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హుందాతనంతో వ్యవహరించాలని, మాటలతో విచక్షణ కోల్పోరాదని వైయస్సార్‌సిపి నేతలు సూచించారు. తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంటలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మునీశ్వరరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలపై ఎమ్మెల్యే నాని చేసిన వాఖ్యలు అభ్యంతరకరమన్నారు. ప్రజాప్రతినిధిగా హద్దులు దాటి మాట్లాడటం సరికాదని, హుందాతనం పాటించాలని సూచించారు. ఎమ్మెల్యేగా పులివర్తి నాని రెండెళ్లు గడిచిన చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. జాతీయ రహదారి నుంచి మల్లంగుంట వరకు చేసిన పనులు గత ప్రభుత్వ హయాంలోనే మంజూరై ప్రారంభమైనట్లు గుర్తు చేశారు. మండల పరిషత్ కార్యాలయం, క్రీడా ప్రాంగణం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు కూడా గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విదుదల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి మూలం చంద్రమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దామినేటి కేశవులు, మాజీ సర్పంచ్ చిన్ని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు



చంద్రగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకృతులై తిరుచ్చి వాహనాన్ని అధిష్టించి భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ పి.వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు రాజశేఖర్, జమేధార్ బాలాజీ, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై ఫోకస్.. జనవాణిలో 47 వినతులు

### ట్యాక్సీ డ్రైవర్ల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి



తిరుపతి విద్య, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ఆరణి శ్రీనివాసులు శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 47 వినతులు స్వీకరించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.వినతుల వివరాల ప్రకారం, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు సంబంధించి ఎనిమిది వినతులు, ఇంజనీరింగ్ విభాగానికి 17, డిప్యూటీ కమిషనర్‌కు నాలుగు, హెల్త్ ఆఫీసర్‌కు రెండు, ప్లానింగ్ విభాగానికి ఒక వినతి అందాయి. అదేవిధంగా రెవెన్యూ శాఖకు నాలుగు, కలెక్టర్‌కు ఒకటి, టీటీడీకి మూడు, పోలీసు శాఖకు రెండు వినతులు వచ్చాయి. అలాగే డీఎఫ్ఓ, డీఎంహెచ్ఓ, స్విమ్స్ డైరెక్టర్, డీఈఓ, సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించి ఒక్కొక్క వినతి చొప్పున అందినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతి-తిరుమల ట్యాక్సీ డ్రైవర్లు మరియు ఓనర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తిరుమలలో పార్కింగ్, ఓవర్‌లోడ్, కాలుష్యం పేరుతో వాహనాలను సీజ్ చేసి భారీగా జరిమానాలు విధించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంఘం అధ్యక్షుడు రాజేష్ యాదవ్ తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారి రవి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, డీఈ రమణ, డిప్యూటీ తహసిల్దార్ రామచంద్రయ్య, ఎస్పీడీసీఎల్ ఏడి ఆంజనేయులు, ఏఈ ఉమాపతి, మాజీ కార్పొరేటర్ సీకే రేవతి, జనసేననగర అధ్యక్షుడు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో... తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయం



తొట్టంబేడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ఒక నాడు శిధిలావస్థలో ఉన్న తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయంను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆశ్చర్యం వ్యక్తం చేసారు.నాడు నేడు పనుల పరిశీలనకు వచ్చిన కలెక్టర్ తొట్టంబేడు రెవెన్యూ కార్యాలయానికి చూసి పెదవి విరిచారు. పురాతన భవనంలో నిర్వహిస్తున్న భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితిలో ఉద్యోగులు పని చేయటం కలెక్టర్‌ను కలచి వేసింది. వెంటనే అందు బాటులో ఉన్న భవనంలోకి మారిపోవాలని కలెక్టర్ ఆదేశించారు. దాంతో సమీపంలోని అంగన్‌వాడి భవనంలోకి రెవెన్యూ కార్యాలయాన్ని మార్చుకు న్నారు. అయితే కొన్ని రోజులు సిడిపిఓ లొల్లి చేసినా కలెక్టర్ ఆదేశాలు కాబట్టి సర్దుకోక తప్పలేదు.

**కార్పొరేట్ స్థాయిలో రెవెన్యూ కార్యాలయం:**

మంచి అభిరుచి గల ఇద్దరు అధికారులు సమన్వయంతో మండల రెవెన్యూ కార్యాలయాన్ని అందాల భవనంగా మార్చారు. ఆరు నెలల క్రితం తొట్టంబేడు రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సమస్యలు విన్నవించుకోవాలంటే భవనం ఎప్పుడు కూలుతుందో అని భయపడేవారు. అంతేకాక పురాతన కాలం నాటి భవనంగా ఎత్తు తక్కువలో నాణ్యత లేకుండా ఏ గది చూసినా పెచ్చులూడుతూ సిబ్బందే భయం భయంగా పని చేసే వారు. కలెక్టర్ ఆదేశాలతో కొత్త భవనంలోకి మారిన తహశీల్దార్ భారతి, డెప్యూటీ తహశీల్దార్ జీవన్‌కుమార్‌లు సమన్వయంతో తమ కార్యాలయాన్ని తీర్చి దిద్దుకోవాలని భావించారు. మంచి ప్రణాళికను రచించే వారితో కార్యాలయాన్ని ముస్తాబు చేసుకున్నారు. నేడు ఈ కార్యాలయానికి వచ్చే వారు ఇంకొంత సేపు ఉందామా? అని పించే విధంగా కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.ఇక ఏ గుమాస్తాకు ఆ గుమాస్తా, తహశీల్దార్ కార్యాలయం,డెప్యూటీ తహశీల్దార్ కార్యాలయం చక్కగా ఉడ్ వర్క్స్‌తో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. దాంతో ఒక నాడు శిధిలావస్తలో ఉన్న భవనం నుంచి నేడు కార్పొరేట్ కారానయలయం స్థాయిగా మార్చిన అధికారుల చొరవను వచ్చిన మండల ప్రజలు ప్రసంశిస్తున్నారు. ఇక్కడ ఉన్న కార్యాలయాల సముదాయంలో ఒక్క రెవెన్యూ కార్యాలయమే రిచ్‌గా కనబడుతుంది.

## రైల్వే అధికారుల నిర్వాకంతో మూతపడిన వారపు సంత



రేణిగుంట ఏప్రిల్ 18 ప్రభాతవార్త: రేణిగుంట తిరుపతి మార్గంలోని రేణిగుంట ముఖద్వారం పాత చెక్‌పోస్ట్ శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిని మూసివే యడంతో రేణిగుంటకు తలమానికం చారిత్రాత్మక వారపు సంతను శని వారం బాలికల ఉన్నత పాఠశాల వద్దకు అధికారులు మార్చారు. దీంతో వ్యాపారస్తులతో పాటు కొనుగోలు దారులు పడిన అవస్థలు వర్ణనాతీతం. అధికారులను తిట్టని వారు అంటూ లేరు. చివరకు సంత నిర్వాహకులను కూడా ప్రత్యక్షంగా చివాట్లు పెట్టడం గమనార్హం. చాలామంది సంతకు చుట్టు తిరిగి రాలేక బస్సులో తిరుపతికి వెళ్లి కూరగాయలు కొనుగోలు చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. పోలీసులు, మండల అభివృద్ధి శాఖ, పంచాయితీ అధికారులు ఫ్లైఓవర్ బ్రిడ్జి కిందకు వ్యాపారస్తులను వెళ్ళనవ్వకుండా సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా సంత దుకాణాలు పెట్టుకుని విధంగా చర్యలు చేపట్టారు. సంతను పూర్తిగా మూసివేయడంతో సంత వద్ద పరిస్థితి స్మశాన వాతావరణాన్ని తలపించింది. రైల్వే అధికారులు రేణిగుంట ప్రజలపై ఎందుకు కక్ష కట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేయని వారు లేరనడం అతిశయోక్తి కాదు. సంత జరుగుతుండగా టిడిపి మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబాషా, రేణిగుంట పట్టణ టిడిపి క్లస్టర్ ఇంచార్జి డి. పుష్పనాదం,జి పాలెం టిడిపి సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, అన్నసంపల్లి టిడిపి సీనియర్ నేత కాపిరెడ్డి నాద ముని రెడ్డి, తదితరులు ఎంపీడీవో రవిచంద్ర, అర్బన్ ఎస్సై ధర్మారెడ్డి, రేణిగుంట పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబుతో కలిసి వారపు సంత నిర్వహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు ఐదు కాణాల (ఐదు కన్నుల) బ్రిడ్జి వద్ద ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కన్నీటితో విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే రైల్వే అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపాలని రేణిగుంటకు చెందిన పలువురు ప్రముఖులు రైల్వే అధికారులకు వినతిపత్రం సమర్పించారు.. పోలీసులు ఉదయం నుండి రాత్రి సంత ముగిసే వరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో పాటు సంత రైల్వే గేట్ వద్ద కష్టతరంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

## ద్రవిడవర్సిటీని ప్రపంచస్థాయికి తెచ్చేందుకు సహకరించాలి

కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ద్రవిడ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు అధ్యాపకులు,సిబ్బంది సహకరించాలని వైస్ చాన్సలర్ ఆచార్య ఎలిసి మల్లయ్య కోరారు. శనివారం వర్సిటీ 29వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జాతీయ సామాజిక సమరసత సమన్వయకర్త కాశీబొట్ల శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ తాను 1980లో ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. కుప్పం త్రిరాష్ట్ర సంగమమన్నారు. విద్యార్థులు జీవితంలో కష్టపడి చదివి ముందుకుసాగాలని సూచించారు. అన్నాహజారే ఓసారి ఆత్మహత్యాయత్నంకు పాల్పడేందుకు రైలు పట్టాలపైకి వెళ్లి రైలు రాక ఆలస్యం కావడంతో పక్కనే ఉన్న గ్ర ంథాలయంలో స్వామి వివేకానంద పుస్తకం చదివి తన నిర్ణయాన్ని మార్చుకున్నారన్నారు. అనంతరం మహారాష్ట్రలో ఆదర్శ గ్రామం నిర్మించారన్నారు. విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, ప్రొఫెసర్లు విజయవర్ధిని, మెరీ ్ర జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక ఫౌండేషన్ వారి విద్యా విభాగం వార్షికోత్సవం





వరదయ్యపాలెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: లోక ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 28వ విద్యా విభాగం వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. లోకా ఫౌండేషన్ విద్యా విభాగ్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్న విద్యా వార్షికోత్సవాన్ని 2025 2026 విద్యా సంవత్సరానికి గోవర్ధనపురంలోని లోకా ఫౌండేషన్ వారి కార్యాలయప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున్ మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ మండ లాలలో అనేక పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం లోను, విద్యావసరాలను తీర్చేటటువంటి ఈ విద్యా వాలంటీర్ల నియామకంలో విశేష కృషి చేస్తూ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ బడుల బలోపేతానికి వరప్రదాయనిగా లోకా ఫౌండేషన్ విశేష కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఏటా ఫౌండేషన్ వారు కొన్ని లక్షల రూపాయలు ప్రభుత్వ బడులపై ఖర్చు చేస్తున్నారని వారు తెలిపారు. వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా ఉపాధ్యాయులకు, విద్యా వాలంటీర్లకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు అద్భుతమైన జ్ఞాపికలను బహుకరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులచే సాంస్కృతిక కార్యక్రమాలని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని వరదయ్యపాలెం, బుచ్చి నాయుడు కండ్రిగ మండల ఉపాధ్యాయులు విద్యా వాలంటీర్లు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 గున్నయ్య, హరిగోపాల్ రెడ్డి, కుమార్, ఆనంద్, రాజు, తిరుపతి నాయుడు, వెంకటేష్, వెంపల్ల చెన్నయ్య, వెంకట మోహన్, పోలూరు జగన్నాథం, లోక ఫౌండేషన్ స్పిచ్చువాల్ కోఆర్డినేటర్ బొప్పన రమేష్, సిబ్బంది శరత్, వాసు, దిలీప్,లోకా ఫౌండేషన్ చైర్మన్ లోకేష్ దాసాజీ , విద్యా విభాగం ఇంచార్జ్ సునీల్ దాసాజీ, విద్యా విభాగం సమన్వయకర్త హరగోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా వరదయ్యపాలెం సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ , వరదయ్యపాలెం మండల విద్యాశాఖాధికారులు సరస్వతి, గున్నయ్య, బుచ్చినాయుడు కండ్రిగ మండలం మండల విద్యాశాఖాధికారులు రవీంద్రనాథ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అపోలో హాస్పిటల్లో మెరుగైన నెఫ్రాలజీ వైద్య సేవలు

### - సీనియర్ నెఫ్రాలజీ వైద్యులు డాక్టర్ నిత్యశ్రీ నందగోపాల్





తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: అపోలో హాస్పిటల్స్ లో మెరుగైన నెఫ్రాలజీ వైద్య సేవలు అందిస్తున్నట్లు చెన్నై అపోలో హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ నిత్యశ్రీ నందగోపాల్ తెలిపారు. శనివారం ఆమె స్థానిక తుడా రోడ్డులోని అపోలో హాస్పిటల్ చెన్నై ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిత్యశ్రీ నందగోపాల్ మాట్లాడుతూ రాయలసీమ, తిరుపతి ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా ప్రతి మూడవ శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక తుడా రోడ్డులోని అపోలో ఇన్ఫర్మేషన్ సెంటర్ లో తాను అందుబాటులో ఉంటానన్నారు. ఇక్కడ అన్ని కిడ్నీ సంబంధిత వ్యాధులకు వైద్య సేవలు అందించబడుతుందన్నారు. ముఖ్యంగా ఎక్కువగా డయాలసిస్ చేసుకుంటూ ఇబ్బంది పడుతున్న రోగులకు రివర్స్ డయాలసిస్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాక అపోలో హాస్పిటల్ లో మూత్రం ఆపుకోలేకపోవడం, మూత్రాశయ సమస్యలు, దీర్ఘకాలిక మూత్రపిండాల వైఫల్యం, మూత్రంలో ప్రోటీన్ లీకేజీ, అధిక స్థాయిలో క్రియాటినిన్, పాదాలవాపు, ముఖం ఉబ్బిపోవడం, ఆకలి మందగించడం, వాంతి, మూత్రపిండ సమస్యలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాక శస్త్ర చికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు అనాథీన భూమిని కాపాడండి



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాత వార్త: కొన్ని వందల వేల మందిని విద్యా వంతులుగా తీర్చిదిద్దిన పాఠశాల సమీపంలో అన్యాక్రాంతమవుతున్న అనాధీన భూమిని కాపాడి పిల్లల భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మైదానంగా తీర్చిదిద్దాలని దుర్గ సముద్రం జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో దుర్గ సముద్రం గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు మాట్లాడారు. ఈ సందర్భంగా దుర్గ సముద్రం జిల్లా పరిషత్ పాఠశాల 2012 పూర్వ విద్యార్థి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ కొన్ని వందల వేల మంది విద్యార్థులను సమాజానికి అందించిన ఘనత ఉన్న పాఠశాలగా పేరు ఉందన్నారు. అయితే ఈ పాఠశాలకి ఆనుకుని ఉన్న సర్వేనెంబర్ 135/1, ఎ7.98 సెంట్ల భూమిని ఇదే పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న వారే నకిలీ పత్రాలను సృష్టించి కబ్జాకు పాల్పడడం దారుణమైన అంశం అన్నారు. గతంలో పరిశీలిస్తే చిన్నపాటిగా పాఠశాల భవనం ఏర్పడినప్పుడు దాదాపుగా 18 ఎకరాలు అనాధ భూమి పాఠశాలకు ఆనుకుని ఉండేది అన్నారు. కాలక్రమైనా కబ్జాదారులు నకిలీ పత్రాలతో సదరు భూమిని కొంచెం కొంచెంగా దక్కించుకున్నారన్నారు. దుర్గ సముద్రం గ్రామానికి చెందిన శివయ్య దస్త్రాలేఖరిగా పనిచేస్తూ నకిలీ పత్రాలను సృష్టించి తనతో పాటుగా 12 మంది పేర్లను చేర్చి కోర్టులలో అనాదీన భూమిని ఇరికించి ఇటీవల అడంగల్ రిజిస్టర్లో వారి పేర్లను నమోదు చేసుకున్నారని వాపోయారు. వాస్తవానికి వాళ్లు ఇనాంధారైన శ్రీనివాసన్ వారసుల నుండి కొనుగోలు చేశామని చెప్పడం అవాస్తవమని, వాస్తవానికి శ్రీనివాసన్ కు వారసులే లేరన్నారు. కలెక్టర్ స్పందించి ప్రభుత్వ అనాధీనం భూమిని కాపాడి విద్యార్థుల ప్రయోజనాలకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో భాషా, చందు, చిరంజీవి, సాయి పృధ్వి, శివ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాని మాట తీరు మార్చుకో

### - వైసిపి బిసి నాయకులు రుద్రగోపి



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట తీరు మార్చుకోవాలని వైసిపి బీసీ నాయకులు రుద్రగోపి అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గంలో జరగనంత అభివృద్ధి పన్నెండు వందల కోట్లతో చంద్రగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేశారని, నియోజకవర్గ అభివృద్ధితో పాటుగా ప్రత్యేకంగా మంగళం పరిధిలోని ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీని ఐదు పంచాయతీలుగా విభజించి కోట్లాది రూపాయల అభివృద్ధిని చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిదే అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళం ప్రాంతంలో ఏమి అభివృద్ధి చేశారో స్థానిక నాయకులు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అరవకోరా పనులు చేసి అంతా తామే చేశామని చెప్పుకోవడం హేయమైన చర్య అన్నారు. మంగళం వైసిపి నాయకులు మోహన్ రెడ్డి, దయాకర్, వంశి పాల్గొన్నారు.

## విమర్శలతో ఏమీ సాధించలేం : ఈశ్వర్ రెడ్డి



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో కలిసి రావాలి కానీ, విమర్శలతో ఏమీ సాధించలేమని ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో టిడిపి నేతలతో కలిసి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యులకు సంబంధాలు కలిగి ఉన్నారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెప్పారని, అయితే పెద్దిరెడ్డితో సత్సంబంధాలు కలిగి ఉంటే కోట్ల రూపాయల ఫైన్ మైన్స్‌కు సంబంధించి వేస్తారా అని టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పై చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పందించి ఆగ్రహం వ్యక్తం చేయడం తప్పా అని అన్నారు. 2029లో అభివృద్ధి చేసిన వారికే ప్రజలు పట్టం కడతారని, అది కూడా వైసిపి నాయకులు గుర్తు ఎరగాలన్నారు. కోట్ల రూపాయల ఖర్చు చేసి అభివృద్ధి ఎక్కడ చేశారో చూపించాలని అన్నారు. గిరి నాయుడు మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు సహాయం చేశాడని, అందుకు సంబంధించిన ప్రతిఫలాల వాటాలు వైసిపి ముఖ్య నాయకులకు చేరాయని, చేసిన సహాయంపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గణపతి నాయుడు, మునిశేఖర్, భాను, శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వి వైద్య కళాశాలలో

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్‌లో భాగంగా జలదార, జల హారతి కార్యక్రమాన్ని ఎస్‌వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు, ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఉత్సాహంగా పాల్గొని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రపరచడం, వ్యర్థాలను తొలగించడం, మొక్కలు నాటడం వంటి చర్యలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటుకు కృషి చేశారు. వైద్య సిబ్బంది స్వచ్ఛత పట్ల తమ బాధ్యతను చాటుతూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు, మాట్లాడుతూ స్వచ్ఛత అనేది మన బాధ్యత మాత్రమే కాదు, అది మన సమాజానికి ఇచ్చే బహుమతి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి ఎస్ఎన్ మూర్తి, సామాజిక వైద్య విభాగా వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదుతరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య కార్యక్రమం న్యూరోబ్రిడ్జ్ 2026

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: అనాటమీ విభాగం ఆధ్వర్యంలో జోనల్ స్థాయి నిరంతర వైద్య విద్య కార్యక్రమం న్యూరోబ్రిడ్జ్ 2026 శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ డా. రవి ప్రభు, వైస్ ప్రిన్సిపాళ్లు డా. వెంకటే శ్వర్లు, డా. సత్యనారాయణ మూర్తి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆహ్వానిత వక్తలుగా డా. వి. సుభద్రా దేవి, డా. బి.సి.ఎన్. ప్రసాద్, డా. సోఫియా పాల్గొని న్యూరోఅనాటమీ, న్యూరోసర్జరీలో తాజా అభివృద్ధులు, క్లినికల్ అన్వయాలపై విశదీకరించారు. సిఎంఈ పరిశీలకుడిగా డా. సురేష్ హాజరై కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ జోనల్ సిఎంఈ కార్యక్రమాన్ని అనాటమీ విభాగాధిపతి డా. జగదీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రొఫెసర్, జోనల్ సిఎంఈ కోఆర్డినేటర్ డా. యామిని దేవి సమన్వయం చేశారు. డా. సైలజ, డా. మణికాంత రెడ్డితో పాటు డా. ఐ. దినేష్, డా. బి. ప్రమీల, డా. కె. జ్యోతినాథ్, డా. కే. సతీష్ నాయక్, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ జోన్ 4 పరిధిలోని వివిధ మెడికల్ కాలేజీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్విమ్స్ తదితర సంస్థల నుంచి పీజీ విద్యార్థులు, అధ్యాపకులు, కన్సల్టెంట్లు, ఇతర వైద్యులు కలిపి 450 మందికి పైగా ఈ దిలీనిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా న్యూరోసైన్స్ రంగంలో తాజా పరిశోధనలు, ఆధునిక వైద్య విధానాలు, బోధనా సాంకేతికతలపై సమగ్ర అవగాహన కల్పించబడింది. పాల్గొన్నవారు ఈ సిఎంఈను అత్యంత ఉపయోగకరంగా అభివర్ణిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు.

## స్విమ్స్‌లో సంక్లిష్టమైన చికిత్స విజయవంతం

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: స్విమ్స్‌లో సంక్లిష్టమైన వైద్యం విజయ వంతంగా అందించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా రామ్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాకు చెందిన మధ్య వయసు మహిళ తలనొప్పి, కుడి కంటిలోని చూపు మందగించుట, కుడి కంటి రెప్ప వాలిపోవడంతో స్విమ్స్ హాస్పిటల్ నందు అడ్మిట్ అయ్యారు. తనకు అనంతరం వైద్య పరీక్షలు చేసి, ఆమెకు మెదడులో ప్రమాదకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్ (బ్లాక్ ఫంగస్ ప్రమాదకరమైన ఫంగస్ ఉందని నిర్ధారించారు. అనంతరం అరుదైన శస్త్ర చికిత్స సర్జరీ చేయడం జరగింది. ఇన్ఫెక్షన్ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఆమెకు రెండు వారాల పాటు అత్యంత ఖరీదైన మాత్రలు అందించారు. ఈ క్లిష్టమైన, ఖరీదైన చికిత్స లేకపోతే ఆమె మెదడులోని ఫంగల్ ఇన్ఫెక్షన్ ప్రాణాంతకమైనది వైద్యులు తెలిపారు. పేషెంట్ మాట్లాడుతూ మేము కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నామని, నాకు దాదాపు 5 లక్షల 18 వేల రూ. విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించిన టి.టి.డి యాజమాన్యానికి, స్విమ్స్ వైద్యులకు ఎంతో రుణపడి వుంటామని చెప్పారు. మెదడులో ప్రమాదకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న నాకు ఆ వేంకటేశ్వరస్వామి దయతో టి.టి.డి. యాజమాన్యం, స్విమ్స్ యాజమాన్యం తమకు ఉచితంగా ఈ అరుదైన శస్త్ర చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎవరైన దాతలు పేద రోగుల వైద్యం నిమిత్తం టి.టి.డి. ప్రాణదానం పథకం కు విరాళం చేసిన యెడల ఆదాయపు పన్ను మినహాయింపు, శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రత్యేక దర్శనం లభిస్తుందని తెలిపారు.

## కార్యదర్శి గైర్హాజరు

### - గ్రామసభ రద్దు ప్రజల్లో నిరాశ



వరదయ్యపాలెం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ఇందిరానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గైర్హాజరుతో గ్రామసభ రద్దు అయ్యింది. సమస్యల పరిష్కారం కోసం శనివారం నిర్వహించాల్సిన గ్రామ సభ, పంచాయతీ కార్యదర్శి గైర్హాజరుతో రద్దు కావడం గ్రామ ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగించింది. పద్మావతిపురం కమ్యూనిటీ హాల్ లో గ్రామసభ నిర్వహణకు ముందుగా దండోరా వేయించి ప్రజలందరినీ ఆహ్వానించడంతో, ఎప్పుడూ లేని విధంగా అధిక సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి పిలుపు మేరకు గ్రామ సమస్యలపై చర్చించేందుకు ప్రజలు ఉత్సాహంగా పాల్గొనగా, సభకు ఎంపీడీవో విజయమ్మ, అగ్రికల్చర్ ఆఫీసర్ గౌరి, జూనియర్ అసిస్టెంట్ మాధవి, వెలుగు సిసి యశోద, వీఆర్ఓ మోహన్ , వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రావణి డి ఏ తదితర ప్రభుత్వ అధికారులు సకాలంలో హాజరయ్యారు.అయితే, సభను సమన్వయం చేసి నిర్వహించాల్సిన పంచాయతీ కార్యదర్శి మాత్రం గైర్హాజరు కావడంతో పరిస్థితి మారింది. బాధ్యత గల అధికారి లేకపోవడంతో ప్రజలు, అధికారులు ఉన్నప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేక గ్రామసభను రద్దు చేశారు. ఈ పరిణామంతో ప్రభుత్వ యంత్రాంగం విలువైన సమయం వృథా కావడమే కాకుండా, తమ పనులన్నీ మానుకుని వచ్చిన సాధారణ ప్రజలు తీవ్ర నిరాశకు గురైయ్యారు. గ్రామస్థులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామసభల ప్రాముఖ్యతను కాపాడేందుకు ఇలాంటి నిర్లక్ష్యాలు పునరావృతం కాకుండా చర్యలు అవసరమని అభిప్రాయపడుతున్నారు. తమ గ్రామ సమస్యలను పట్టించుకునే కార్యదర్శిని నియమించాలని ఎంపీడీఓ విజయమ్మను కోరారు.

## అమరరాజా విద్యాలయంలో ఘనంగా దశాబ్దిఉత్సవాలు



తవణంపల్లి, ఏప్రిల్ 18ప్రభాతవార్త: తవణంపల్లి మండలం దిగువ మాఘం గ్రామంలోని అమరరాజా విద్యాలయం గ్రామీణ విద్యార్థిని విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యాభ్యాసాన్ని అందిస్తు విద్యాప్రస్థానంలో ఒక విశిష్ట మైలురాయిని చేరుకున్న సందర్భంగా అమరాజా ఫౌండర్ చైర్మెన్ గల్లా రామచంద్రనాయుడు దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ తుషార్‌డూడి మాట్లాడుతూ గల్లారామచంద్రనాయురు అమరరాజా సంస్థలను స్థాపించి జిల్లాలో అనేకరకాల సేవలను అందిస్తున్నారనీ, ఇందులో భాగంగా విద్యాసంస్థలను స్థాపించి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విలువలతో కూడిన విద్యను అందించడం గొప్ప విషయ మన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చైర్మెన్ గల్లారామచంద్రనాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను విస్తరించడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడటం మా కట్టుబాటు అని పేర్కొన్నారు. అలాగే అమర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టరు డా.గౌరినేని రమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అకడమిక్ విద్యతో పాటు సాంస్కృతిక, నైతిక విలువల పెంపకం అత్యంత అవసరమని, అమరరాజా విద్యాలయం ఆ దిశగా ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అమర ఆసుపత్రి అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నాలజీస్ మాజీ ముఖ్యకార్యనిర్వహణాధికారి విజయానంద్, రాజన్న ఫౌండేషన్ హెడ్ సతీఫ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ జయశ్రీ, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దృఢమైన అలవాట్లు - బలమైన లివర్

### - లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్టు డా. రజనికాంత్ పట్చా



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం ఏప్రిల్ 19న నిర్వహించే ప్రపంచ లివర్ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం దృఢమైన అలవాట్లు బలమైన లివర్ అనే అంశం పై లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్టు డా. రజనికాంత్ పట్చా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తినే ఆహారాన్ని శక్తిగా మార్చడం వంటి అనేక కీలక పనులను చేస్తుందన్నారు. తప్పు ఆహార అలవాట్లు, వ్యాయామం లోపం, అధిక మద్యం వినియోగం వలన లివర్‌కు ముప్పు ఏర్పడుతుందన్నారు. ఇటీవల కాలంలో ఫ్యాటీ లివర్ వ్యాధి వేగంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా యువతలో ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ప్రధాన కారణాలు అసమతుల ఆహారం, ఊబకాయం, కూర్చునే జీవన శైలి లివర్ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. చిన్న మార్పులు - పెద్ద ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు.